శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఖాదీ బోర్డులో చాలమంది ఉద్యోగస్థులను చేర్చారు మనము పొరి యిలర రాష్ట్రాల నుంచి కొనుక్కొని యిక్కడ అమ్ముకొనడము జరుగుతున్నది. 6.7 వంచల పర్కర్సును తీసివేశారేమిటి అని గవర్నమెంటును అడిగితే తీసినేశామని గవర్నమెంటు ఒక ప్రశ్నకు సమాధానము చెబుతుంది. ఖాదీ బోర్డుకు వ్రాస్తే గవర్నమెంటు చూస్తుందని అంటున్నారు. గవర్నమెంటుకు వ్రాస్తే ఖాది బోర్డు చూస్తుందంటున్నారు. రిక్రెంచిమెంటు అయినది. వారి గతి అంతేనా? పరిశ్రమలను పెంచుతున్నామని చెప్పడము. మరొకవైపున పర్కర్సును తీసివేయడము.

శ్రీ మాలె వెంకటనారాయణ :—ఏలూరు పట్టణములో వున్న కార్పెట్ ఇండస్ట్రీ అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచినది. ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ప్రచురించిన దానిలో దాన్ని గురించి ఒక్కముక్క కూడ చెప్పలేదు. అంతర్జాతీయముగా దాని మార్కెటు దెబ్బ తిన్నది. దాన్ని గురించి ఏమి చేస్తున్నారు?

మిష్టర్ స్పీకర్ :—రాజేశ్వరరావు గారూ? సెక్రటరీగారు లేరట. వారితో సంప్రతించి సోమవారము చెబుతామని అన్నారు.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ప్రిన్సిపుల్‌లో అభ్యంతరము లేనప్పుడు ముఖ్యమంత్రిగారు అంగీకరించవచ్చును కదా. ప్రాక్టీసులో వారు వర్కు బిట్ చేసుకొంటారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—యిప్పుడు తమరు చెప్పారు. స్పీకరుగారు చెప్పారు. జాయింటు సెక్రటరీగారిని పంపించాను. వారు పాపము వెళ్ళిపోయారు.

Sri G. Sivaiah:—When it is not a policy matter, dont discredit the Ministry.

Sri K. Brahmananda Reddy:—The implications there of, I will submit to the House on Monday.

శ్రీ జి. శివయ్య :—సోమవారము అంటే ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళిపోతారు.

శ్రీ జి. లచ్చన్న :—సెక్రటరీని అడగకుండా చెప్పడము బాగుండదనే పద్ధతి వుందేమో, అయినా సెక్రటరీని అడిగి పాజిటివ్‌గా సమాధానము చెపుతారని అనుకోవచ్చునా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—చెప్పవచ్చును. దాని లోతుపాతులు ఏమి అనేది అర్థము చేసుకొని మాట్లాడుదాము.

శ్రీ టి. యస్. మూర్తి :—స్టెయిన్‌లెస్ స్టీలు ఇండస్ట్రీ మా వరంగల్లులో ఒక పెద్ద కాంగ్రెసు నాయకునికి వుంది. దానిని గురించి ఎంక్వయిరీకూడ జరిగింది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఎవరు ఆయన?

శ్రీ టి.యస్ మూర్తి :—వారికి లెలియదా ? ఆయన ఈ హౌస్‌లో ఇప్పుడు మెంబరుకాదు. అంతా బ్లాక్‌మార్కెట్‌లోకి పోతున్నది. అసలు యూనిట్స్‌లేవని చాలచోట్ల నుంచి కంప్లెయింట్సు వస్తున్నవి. యిక్కడ ప్రత్యేకించి వచ్చినది ఎంక్వయిరీకూడ జరిగింది. ఏమి అయినదో లెలియదు. బ్లాక్‌మార్కెట్‌లోకిపోకుండా ఈ స్టెయిన్‌లెస్‌స్టీలు విషయములో ఏమి చేస్తారు ? అసలు వారికి ఎంత లీజు ఇయినది ? ప్రొడక్షను ఎంత అయినది ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి. —రనుగొంటాము.

శ్రీ వి. నిరంజనరావు :—బందరు పట్టణములో వున్న కలంకారీ పరిశ్రమ అంతర్ధానమైపోరున్నది. దాన్నిగురించి ఏమి చెప్పలేదు.

శ్రీ పి. సన్యాసిరావు :—అధ్యక్షా, విశాఖపట్టణములో పరిశ్రమలు పెట్టేటప్పుడు 2,500 ఎకరాలు భూమి తీసుకొన్నామని చెప్పారు. పంచలమంది రైతులు భూము లను కోల్పోయి నిరుద్యోగులు అయినారు. వారికి ఇనులు కల్పించే దాధ్యత ప్రభు త్వము తీసుకొనలేదు. 90 వంతులు తీసుకొంటామని చెప్పారు. వాస్తవములో అమలు జరగడములేదు. ప్రభుత్వము ఒక ఆర్డరును జారీచేసే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యమ్ వి. రాజారావు :—అధ్యక్షా, రాయలసీమ ప్రాంతములో పరిశ్రమల స్థాపన విషయము చెబుతూ పైథీబు పీపుల్‌కి ఏదో సహాయము చేస్తామని చెప్పారు. అక్కడ క్షామ పరిస్థితులున్నవి. డబ్బులేదు. అందువల్ల ప్రభుత్వ పరిశ్రమలే పెడితే బాగుంటుంది. లెదర్ ఇండస్ట్రీకి అలాట్ చేసిన మొత్తము చాల తక్కువ. దానిని కూడ ఎక్కువ చేయాలని కోరుచున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మూర్తిగారు చెప్పిన స్టెయిన్‌లెస్ స్టీలు ఇండస్ట్రీ విషయము నోట్ చేసుకొన్నారు నిరంజనరావు గారు కలంకారీ విషయము చెప్పారు. Now the sales are shooting up They have doubled and I think further steps also will be taken to see that industry does not die. సన్యాసిరావుగారు భూములు తీసుకొన్నవారి విషయము చెప్పారు. వారి కుటుంబాలలో చదువుకొన్న పిల్లలుపుంటే ఉద్యోగాలు యిచ్చే ఏర్పాటు చేస్తున్నారు. But all can not be provided. But an effort is being made. I am told that both in private industry and in public industry efforts are being made to see that some of those people from those families are affirmly taken in service and I think the Director and others also will bear this in mind and see certainly they will be helped to some extent I forgot to mention in my reply about the promotion of leather industry. యిప్పుడు వున్న మొత్తము చాలదు. So, I am thinking of alloting at least a crore of rupees for the development of leather industry in the State.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి (పత్తికొండ) :—అనంతపురం, చిత్తూరు జిల్లాలలో బంగారము దొరుకుతున్నదని చెప్పారు. దానిని వెలికి తీయడానికి ఏమి ప్రయత్నము చేస్తున్నారు ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రామగిరిలో ప్రయత్నము చేస్తున్నారు.

శ్రీ జి. లచ్చన్న :—టూరిజమ్, ఇన్వెస్ట్మెంట్ను సంబంధించి ఏమీ సమాధానము రాలేదు. ముఖ్యమంత్రిగారు వచ్చారు కాబట్టి వాటిని గురించి చెబుతారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఇన్వెస్ట్మెంట్ను గురించి మాట్లాడారు. టూరిజమ్ గురించి ఎక్కడా చూడలేదు. అయినా సిటీని డెవలప్ చేయాలని, నాగార్జునసాగర్ ఏరియాలో 25 లక్షలు ఖర్చు పెట్టాలని ప్లాన్సు వున్నవి. విజయవాడ డైరెక్టర్ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్కు. ప్రెస్కు వీలుగావుండేట్లుగా ఒక హెలిక్సర్వీసు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నాము.

డాక్టర్ టి. ఎస్. మూర్తి :—ఇక్కడ ద్రాక్షతోటలు బాగా వున్నాయి. కొబ్బరి పీచుకూడా వుంది. కేరళలో చాలా చేస్తున్నారు. ఇక్కడకూడా పరిశీలిస్తారా ?

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—నేను కొబ్బరిపీచు గురించి, ద్రాక్ష గురించి, చెప్పాను. వాటికి సమాధానం రాలేదు.

శ్రీ జి. సి. వెంకన్న :—పీచు పరిశ్రమ గురించి విశాఖపట్టణంలో వుండే అసిస్టెంటు డైరెక్టరును కేరళ పంపటం జరిగింది. ఆయన ప్రత్యేకంగా ట్రయినింగ్ పొంది వచ్చారు. కేరళలో ఉప్పునీటిలో పనిచేస్తారు కాబట్టి అక్కడ అభివృద్ధి కావటానికి అవకాశం వుంది, ఇక్కడ ఆ అవకాశంలేకపోవటం వల్ల డైమెథడ్స్ ఇన్వాల్వ్ చేస్తున్నారు. అలా అభివృద్ధి చేయటానికి ప్రయత్నాలు చేస్తున్నాము.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 2,10,47,700 for Industries by Rs. 100

లఘు పరిశ్రమను రాష్ట్రములో ఎక్కువగా అభివృద్ధి పరచనందుకు గాను నిరసనగా.

The Cut motion was negatived.

Mr. Speaker .—The question is :

To reduce the allotment of Rs. 2,10,47,700 for Industries by Rs. 100

for not pressing on the Government of India for the location of a steel plant at Visakhapatnam

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 2,10,47,700 for Industries by Rs. 100

రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయకపోగా ఉక్కు ఫ్యాక్టరీ లాంటి భారీ పరిశ్రమల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి నిరసనగా.

The cut motion was negatived.

Mr. Speaker:— The question is :

To reduce the allotment of Rs. 2,10,47,700 for Industries by Rs. 100

Failed to open a State Factory at Rayavaram Podili taluk Nellore and also a copper factory at Garimenapenta in Udayagiri taluk.

To reduce the allotment of Rs. 2,10,47,700 for Industries by Rs. 100

Government failed to impress on the Central Government to speed up the work at Agnigundala Copper Project and also failed to get more Industrial Units under Public Sector and also failed to absorb the local people in appointments and also labour.

The cut motions were negatived.

Mr. Speaker:— The question is :

To reduce the allotment of Rs. 2,10,47,700 for Industries by Rs. 100

To criticise the Government for not providing employment to the local candidates whenever any sort of industry opened.

To reduce the allotment of Rs 2,10,47,700 for Industries by Rs. 100

for not establishing any sort of industry at Sathyavedu, Chittoor district.

The cut motions were negatived.

Mr. Speaker:— The question is:

To reduce the allotment of Rs. 2,10,47,700 for Industries by Rs. 100

భారత హెవీప్లేట్సు అండ్ పెసల్సు వలన కోల్పోయిన వైతులకు పనులను చూపకపోవడం, ఆంధ్రులకు అన్ని పనులలో అవకాశం కల్పించక పోవడం వలన.

The cut motion was negatived.

DEMAND NO. IXHEADS OF STATE, MINISTERS AND HEADQUARTERS STAFF

Mr. Speaker:— The question is

To reduce the allotment of Rs. 4,08,37,400 for Heads of State, Ministers and Head Quarters staff by Rs. 100

జనాభా వైశాల్యం బట్టి నాల్గవ అయిదవ స్థానములో ఉండవలసిన ఆంధ్ర రాష్ట్రమును వ్యవసాయకముగా పారిశ్రామికముగా దేశములో 10,11,12, స్థానానికి నెట్టిన కాంగ్రెసు ప్రభుత్వవిధానానికి నిరసనగా—

To reduce the allotment of Rs. 4,03,37,400 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

మంత్రులు ప్రాముఖ్యతలేని ప్రయాణములు చేసి ప్రయాణ బత్తెములు అధికముగా తీసుకొనుటకు నిరసనగా ....

To reduce the allotment of Rs. 4,3 37,400 for Heads of State Ministers and Headquarters staff by Rs. 100

తమది సోషలిస్టు మార్గమని యిప్పటికి చెపుతూ పౌరస్వేచ్ఛను ఉల్లంఘించి ప్రజాస్వామ్యానికి వ్యతిరేకముగా భూసంస్కరణములు పమ్ముచేసి ప్రజాస్వాములకు అనుకూలముగా ప్రజా ఉద్యమాన్ని అణిచే ప్రజావ్యతిరేక పోలసీ అనుసరించినందుకు దోపిడీదార్లను బలపర్చుచూ పెట్టుబడిదారి దోపిడి అనుకూల పాలసీ అనుసరించుచున్నందుకు నిరసనగా.

The cut motions were negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 4,03,37,400 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

To urge on Government to scrap the policy of mainteance of confidentail files of N.G.Os, teachers and others.

To reduce the allotment of Rs. 4,03 37,400 for Heads of State, Ministers and Headquarters staff by Rs. 100

To urge on Government to bring Tenancy Act as it has already been delayed grossly

The cut motions were negatived.

Mr. Speaker : —The question is :

To reduce the allotment of Rs. 4,0.,37,400 for Heads of State, Ministers and Headquaters staff. Rs. 00

అతి క్లిష్టంగా వున్న, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను 28 మందితో కూడిన విస్తృత మంత్రి మండలి పర్యటనల పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

The cut motion was negatived.

Mr. Speaker :—The question is :

To reduce the allotment of Rs. 4,03,37,400 for Heads of State, Ministers and Head Quarters staff by Rs. 1.0

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా వుందని తెలిసివుండి కూడా రాష్ట్రానికి అదనపు భారం వేసినందుకు గాను 28 మందితో మంత్రివర్గ నిర్మాణం చేసినందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకు గాను.

The cut motion was declared negatived.
A poll was demanded and the House divided.
Ayes: 21 Noes :97
The cut motion was negatived.

Mr. Speaker :—The question is:

To reduce the allotment of Rs. 4,03,37,400 for Heads of State, Ministers and Head quarters staff by Rs. 100

Government unnecessarily appointed huge number of Ministers, touching the finances of the State in the way of salaries, allowances and other amenities to the Ministers.

To reduce the allotment of Rs 4,03,37,400 for Heads of State, Ministers and Head quarters staff by Rs. 100

Providing unnecessary expenditure on staff and Household of the Governor.

To reduce the allotment of Rs. 4,03 37,400 for Heads of State, Ministers and Head quarters staff by Rs. 100

Unnecessary expenditure on provision of Entertainments and Hospitality Expenses on Governor.

To reduce the allotment of Rs. 4,03,37 400 for Heads of State, Ministers and Head quarters staff by Rs. 100

For not abolishing the Revenue Board and also allowing heavy expenditure on the Revenue Board this year, when compared to the previous year.

To reduce the allotment of Rs. 4,03,37,400 for Heads of State, Ministers etc., by Rs. 100

Government unnecessarily enhanced the maintenance charges of Village Panchayat Radio sets from 1-4-1968.

The cut motions were negatived.

Mr. Speaker .—The question is :

To reduce the allotment of Rs. 4,03,37,100 for Heads of State, Ministers etc., by Rs. 100

మంత్రులు గత 8 మాసముల నుండి పర్యటన జరుపనందులకు నిరసనగాను మరియు విధాన సభ సభ్యులు వ్రాసినవాటికి జవాబు తొందరగా యివ్వనందులకు నిరసనగా.

The cut motion was negatived.

Mr. Speaker: —The question is:

To reduce the allotment of Rs. 4,03,37,100 for Heads of State, Ministers etc., by Rs. 100

రాష్ట్ర, జిల్లా, తాలూకా స్థాయిలలో తెలుగు అధికార భాషగా అమలు జరుప నందులకు.

To reduce the allotment of Rs. 4,03,37,400 for Heads of State, Ministers etc., by Rs. 100

To creticise the Government for not creating the agency of Dharmapal (Lokayukth-Ambudsman) in the State.

The cut motions were negatived.

Mr. Speaker :—The question is :

"That the Government be granted a sum of Rs. 4,03,87,400 under Demand No. IX – Heads of State, Ministers and Headquarters Staff"

The motion was adopted and the Demand was granted.

Mr. Speaker :—The question is·

"That the Government be granted a sum of Rs 2,10,47,700 under Demand No, XXIV – Industries".

The motion mas adopted and the Demand was granted.

Demand No. XXV - Community Development Projects, National Extension Service and Local Development Works – Rs. 6,41.61,000.

Sri T Ramaswamy :—Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 6,41,61,000 – under Demand No. XXV – Community Development Projects, National Extension Service and Local Development Works".

Mr. Speaker :—Motion moved. Now, hon. members may move their cut motions.

Sri B. Niranjana Rao· –Sir, I beg to move·

' To reduce the allotment of Rs 6,41,61,000 for Community Development Projects etc. by Rs. 100

ఉద్యోగస్తుల జీతాలు తప్ప అభివృద్ధి కార్యక్రమాలకు సరిపడ మొత్తాన్ని కేటాయించనందులకు—

"To reduce the allotment of Rs. 6,41.61,000 for Community Development Projects etc. by Rs. 100

పంచాయితీలు, సమితులు, జిల్లా పరిషత్తుల ఎన్నికలు జరుపక వారి కాలాన్ని మరొక సంవత్సరం పెంచి ప్రజాస్వామ్యవ్యవస్థ ముఖ్యలక్ష్యాన్నే నిర్లక్ష్యం చేసినందులకు—

Mr Speaker :- Cut motions moved.

Sri K Govinda Rao :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100/-

For not utilising usefully the spacious building purchased by the Government for the Gramsevak Training Centre at Anakapalli, Visakhapatnam District inspite of agitation by the public to hand over the building to Agriculture Department to house its various offices situated in different rented buildings at Anakapalli.

Mr. Speaker :— Cut motion moved.

Sri Katari Muniswamy :—Sir, I beg to move .

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc. by Rs. 100/-

కృష్ణా జిల్లా మండపల్లి గ్రామ పంచాయితీ మాజీ అధ్యక్షులు పంచాయితీ సొమ్ము అపహరించినందున సర్చార్జి నిర్ణయించుట జారీ చేసినప్పటికి, సదరు మాజి సర్పంచ్ గుడివాడ రామచంద్రరావు తన పేరుతో వున్న ఆస్తులను అక్రమ బదిలీలు చేయుచున్నప్పటికి ప్రభుత్వం పక్షపాతంతో వ్యవహరిస్తున్నందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/

వెంగళరావు రిపోర్టు అమలు పర్చుటకు ప్రభుత్వం సిద్ధంగా లేనందుకు- ప్రభుత్వ విధానాన్ని విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

కృష్ణా జిల్లా మండపల్లి పంచాయితీ సమితి చెందిన ఎ.చిలకపట్నం గ్రామ సర్పంచ్ పంచాయితీ సొమ్ము దుర్వినియోగం చేసినప్పటికి సర్పంచ్‌ను పదవినుంచి తొలగించకుండా పక్షపాతంతో వ్యవహరిస్తున్నందుకు ప్రభుత్వాన్ని విమర్శించుటకు గాను.

Mr. Speaker :—Cut motions moved.

Sri G. Sivaiah :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects, National Extension Service and Local Development Works by Rs. 100/-

As the Government failed to sanction to handover the P S. Roads (from Bugga Agraharam to Illattur Road (2) Nagudi to Jagannadapuram (3) Nagalapuram to Pandur to the administration of Z.P., Chittoor.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

As the Government failed to take over the Road from Tirupati to Rayalacheruvu in Puttur Tq., from Zilla Parishad Chittoor inspite of Z.P. Chittoor's resolution dt. 5-10 1968.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

As the Government failed to take over the Zilla Parishad Road from Tirupati to Pachikapallem in Chittoor District as recommended by Zilla Parishad Chittoor on 5-10-1968.

To reduce the allotment of Rs. 6,41,61 000 for Community Development Projects etc , by Rs. 100/-

As the Government failed to take over the Chittoor Z.P. Road from Karvetinagaram to Penumur Road inspite of the Chittoor Zilla Parishad recommendation on 5-10 1968.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

As the Government has not sanctioned to transfer and take over the Karventinagaram Panchayat Samithi Road from Annur to Devalampet to Zilla Parishad, Chittoor.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

As the Government did not sanction to transfer the Road from Chavatagunta-Devakmpet Road upto Kottapalli Metta from Karvetinagaram Panchayat Samithi to Chittoor Zilla Parishad Administration.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

As the Government failed to sanction to take over the Road from Pennalurpet to the Road connecting Tiruttani. Nagalapuram from Panchayat Samithi and Zilla Parishad in Chittoor District (This road is in Pichatur P.S. in Chittoor District).

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc , by Rs. 100/-

As the Government failed to sanction to hand over Pichatur Panchayat Samithi Road from Ramagiri to Vengalattur to the Administration of Zilla Parishad, Chittoor.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

As the Government failed to sanction to transfer Puttur Panchayat Samithi Road from Taduker Railway Station to Anupalli (Via) Rayalacheruvu to the Administration of Zilla Parishad, Chittoor.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

As the Government did not sanction to transfer Karvetinagaram Samithi Road to Chittoor Zilla Parishad from Surandranagaram to Annur.

Mr. Speaker :—Cut motions moved.

Sri Kandimala Butchaiah :—Sir, I beg to move :

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

గుంటూరు జిల్లా నర్సరావుపేట తాలూకాలోని వినుకొండ—పరుచూరు రోడ్డు పూర్తిగా చేయనందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

To reduce to the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

గుంటూరు జిల్లా నర్సరావుపేట తాలూకా పూసూరు—చసుమర్రు రోడ్డు 1956 సం. లో ప్రారంభించినప్పటికి యింతవరకు పూర్తి చేయనందుకు ప్రభుత్వ మును విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc , by Rs. 100/-

గుంటూరు జిల్లా నర్సరావుపేట తాలూకా మారుటూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము స్థాపించుటకు లోగడనే ఆ గ్రామస్థులు 10 వేల రూపాయలు నగదుగా డిపాజిట్టు చేసినప్పటికి యింతవరకు నిర్మాణం చేయక జాప్యం చేస్తున్నందుకు ప్రభుత్వ మును విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc., by Rs. 100/-

గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో రక్షిత మంచినీటి పథకం ఆదులు పర్చ కుండా జాప్యం చేస్తున్నందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

To reduce the allotment of Rs. 6,41,61,000 for Community Development Projects etc , by Rs. 100/-

1964 సం నాట్కి గ్రూపు గ్రామాలతో కలసివున్న పంచాయితీలను విడదీయుటకు నోటిఫై చేసి కూడ యింతవరకు అట్టి పంచాయితీల నిర్మాణం విషయంలో జాప్యం చేస్తున్నందుకు ప్రభుత్వమును విమర్శించుటకు గాను.

Mr. Speaker :—Cut motions moved

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్ష, మా చేతికి నోట్లు ఇచ్చారు పంచాయితి సమితి ఎన్నికలు పోస్టుపోన్ చేశారు. అవి ఎప్పుడు జరుపుతారో దానిలో తెల్పలేదు.

శ్రీ టి. రామస్వామి :—సమితి ఎన్నికలను ఒక సంవత్సరం పోస్టుపోన్ చేశాము. 1970 మే ముందు జరపాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వోటర్స్ లిస్టులో తగాదావుంది. ఎగ్జిక్యూటివ్ సైడ్ ప్రెపరేషన్సు ఏమి చేస్తున్నారు ?

శ్రీ టి. రామస్వామి :—ఇప్పుడేమీ చేయటానికి వీలులేదు. జనవరి ఒకటి తరువాత వోటర్స్ లిస్టు తయారుచేయాలి.

శ్రీ డి. నరసింహం (ఉదయగిరి) :—అధ్యక్ష, సమాజాభివృద్ధి పథకాలు, జాతీయ విస్తరణ సేవ, సాంఘికాభివృద్ధి కార్యక్రమాలనే ఈ వద్దుల ప్రతిపాదన నేను

వ్యతిరేకిస్తున్నాను. ఈ పేర్లు చక్కగా వున్నాయికాని ఈ పంచాయితీరాజ్ వ్యవస్థ తీరు, నడవడి చూసినప్పుడు చెప్పటానికి, వినటానికి, చూడటానికి వీలులేనివిగా వున్నాయి.

[Mr. Deputy Speaker in the Chair]

పంచాయితీరాజ్ వ్యవస్థగా నామకరణాలు, దాని ద్వారా ప్రజలకు చేసిందేమీ లేదు. ప్రజలకు చేసిందేమీ లేదు. ప్రజలకు చేసే కార్యక్రమాల సరళిఅంతా సవ్యంగా దన్నింగ్ బ్యూరాక్రసీ అంగగణంలో మాత్రం తద్విరుద్ధంగా జరుగుతున్నాయని చెప్పటానికి విచారిస్తున్నాను కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అని చెబుతున్నారుకాని కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అంటే కమ్యూనల్ డెవలప్‌మెంట్ అనేపథకాలు అమలుజరుగుతున్నాయి. సమితుల పరిపాలన పేరులో సమితుల పరిపాలన జరుగుతున్నదని చెప్పటం సముంజసంగా వుంటుంది. జిల్లా పరిషత్తులకు, పంచాయితి సమితులకు సంబంధించినంతవరకు ఉద్యోగులను ఎన్నుకొనే ఈ సెలక్షన్ పద్ధతులు ఘోరంగా వున్నాయి. 10 సంవత్సరాల క్రితం బాధ్యత కలిగి ఉన్నతోద్యోగం నిర్వహించిన పరీక్ష కేంద్రాలలో ఉత్తీర్ణులైన వారికి ఈ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకపోగా నిన్న మొన్న పరీక్షలలో పాస్ అయినవారికి ఉద్యోగాలు దొరకటం జరుగుతున్నది. బాధ్యత కలిగిన ఉన్నతోద్యోగులు నిర్వహించిన పరీక్ష కేంద్రాలలో ఉత్తీర్ణులైన వారి సర్టిఫికెట్స్ బాధ్యతారహితంగా ఫుట్‌పాత్‌లపై సరిగా చదువురాని, బాధ్యత లేని పరిపాలనానుభవం లేనివారు ఇచ్చే సెలక్షన్ పద్ధతి ఏ విధంగా న్యాయబద్ధంగా వుంటుందో ప్రభుత్వం చెప్పలేకపోతున్నది. ఏ ప్రాతిపదికపై సెలక్షన్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నారో వాటిని ఆధారం చేసుకొని ఈ దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించటా కి ఉద్యోగ ఉపాధి కల్పించటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నట్లు దీనిలో స్పష్టంగా చెప్పకపోవటం విచారకరంగా వుంది. బహుళా జిల్లా పరిషత్తులలో పంచాయితి సమితిలో ఉద్యోగాల కొరకు వేలకొద్ది ప్రజలు పత్రికలలో ప్రకటనల ఆధారంగా ఆఫీసుల చుట్టూ తిరగడం జరుగుతోంది. యీ నాటికి కొంత మందిని చూచినప్పుడు ఒక పూట గంజి లేకుండా ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణం చేస్తూ రాజకీయవాదుల చుట్టూ ప్రదక్షిణం చేస్తూ తపస్సులు చేస్తున్నారు. వారికి ఉపాధి కల్పించడం లేదంటే సిగ్గుపడవలసిన విషయం. అర్హత లేనివారికి ఉద్యోగాలు లేవనవచ్చు. పది సంవత్సరముల క్రితమే ఉత్తీర్ణులయిన వారికి యీ నాటికి ఉపాధి లేదు. యీ సెలక్షనుల పద్ధతి చూస్తే ఇది సమితుల పరిపాలనా లేక కమ్యూనిటి డెవలప్‌మెంటు అనాలో గమనించాలి. యీ రోజు గ్రామంలో పంచాయితి సమితులద్వారా జిల్లా పరిషత్తులద్వారా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయా అని అడుగుతున్నాను. గ్రామాలలో ఒక గ్రామాన్ని మరొక గ్రామంతో సమాన స్థాయికి తేవడానికి యీక్వలైజేషన్ ఆఫ్ గ్రాంట్స్ అని చెబుతున్నారు. లోకల్ డెవలప్‌మెంటు గ్రాంట్సు అంటున్నారు. ఆర్ వి. పి గ్రాంట్స్ అంటున్నారు. పీటన్నింటికి తగిన ధనం గ్రామాలనుంచి విరాళాలు లభిస్తేగాని యీ గ్రాంటు పొందే అవకాశం లేదు. యీ గ్రాంటు సంపాదించడానికి గ్రామాలనుంచి విరాళాలు రానప్పుడు వాటికి గ్రాంట్సు లేవనేది సత్యంగా ఉంది. అంటే గ్రామాలనుంచి విరాళాలు వచ్చే సహకారంగాని లేనప్పుడు ఆ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు

తలపెట్టడానికి వీలులేదు అనేది స్పష్టంగా కనిపిస్తోంది. ఇది అన్యాయం. కలిగినవారు సంపన్నులు మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా చెల్లించి చేసుకొనడానికి వీలుంది కాని పేద ప్రాంతాలు బడుగు ప్రాంతాలు ఆర్థికంగా వెనుకబడ్డ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి అవకాశం కనిపించడం లేదు అందువలన ఇది మార్పు చేయవలసిన అవసరం ఉంది. ఈ నాటివరకు ఈ పంచాయితీరాజ్ నిర్వహణ క్రింద మంచినీటి కరువు పరిష్కరించలేకపోయింది ప్రభుత్వం. ఇన్నాళ్ళుగా ఈ పంచాయితీరాజ్ పేరుతో రాజ్యం నడుస్తున్నారుగాని దాధ్యపరులయిన అనుభవ పరులయిన అనేకమంది అధికారులుండగా చేతకాని అనుభవం లేని అనేకమంది అధికారులు కానివారి చేతిలో పెత్తనంపెట్టి వారిని పరిపాలన చేయమంటే అది చక్కగా అవుతుందా చెప్పండి. పూర్వం జమీందారి విధానం రద్దు కావాలని ఘోషించారు ప్రభుత్వం మధ్య ప్రజల మధ్య మధ్యదళారి విధానం పోవాలన్నాము. అలాగే ఈనాడు పంచాయితీరాజ్ వ్యవస్థ చిన్న జమీందారి వ్యవస్థగా రూపొందుతోంది. ఎందుకంటె మనకి చెనకమంచు మనమట్టూ మూగేవారికి చెక్క భజనచేసే వారికి ఈ పంచాయితి వ్యవస్థవలన లాభం కలుగుతోందే కాని సమాజానికి సామాన్య ప్రజలకు ఏమీ ప్రయోజనం కలగడంలేదు అని చెప్పడానికి నేను సంకోచించను ఎందుకంటె ఈనాడు వేలుముద్ర దాడులందరితో పంచాయితి సమితిలో స్థాండింగు కమిటీలు అనే కమిటీలు పెట్టి ఆ కమిటీల పరిపాలన నడపడం చూస్తుంటే ఒక ఉన్నతోద్యోగి బి. డి. ఓ. గా వ్యవహరిస్తున్నప్పుడు వారికి లేని అధికారాలు ఈ వేలు ముద్రదారులకు ఇవ్వడంలో ఈ దేశంలో పరిపాలన పటిష్టంగా న్యాయంగా జరిగే అవకాశం ఉందా అని అడుగుతున్నాను. అధికారులను మీరు అనుమానిస్తున్నారు దేశంలో అధికారులు కానివాడు చేవాలు చేత కానివారు ఈ విధంగా పంచాయితి వ్యవస్థలో వారి స్థానాలు ఏదిలపరుచుకుని దేశాన్ని పరిపాలన చేస్తుంటే దేశం ముందుకు పోయే అవకాశం ఉందా అని ఆలోచించాలని కోరుతున్నాను. ఎందుకంటె నేటికి రేపటికి ఇప్పటికి మీకు ఒక ఏజంటుగా ఉండడానికి ఆనాటి బ్రిటిష పాలకులు జమీందారి ఎస్టేటుదారు అని ఎలాగైతే నియమించుకున్నారో అలాగే ఈ రాజ్యం యొక్క సౌధాలు కూలిపోకుండా ఉండడానికి ఈ జిల్లా పరిషత్తులు పంచాయితి సమితులు స్థాపించారే కాని దేశ సౌభాగ్యం కోసం దేశంలో ఉండే సామాన్య ప్రజల అవసరాలు తీర్చడానికి ఈ జిల్లా పరిషత్తులు పంచాయితి సమితులు నడపడం లేదని చెబుతున్నాను. అందువలన నేటికి మీ అనుభవాలు చాలవా కారే రాజులు రాజ్యములే గెలవరే గర్వోన్నతిం చెందరే వారేరీ సిరి మూట కట్టుకొని పోవం జాలరే—ఇకమందు మీరు శాశ్వతంగా మీ రాజ్యాన్ని ఇక్కడ నిలుపుకొనడానికి ప్రయత్నం చేయడానికి ఈ పంచాయితీ రాజ్యాన్ని పునస్థాపితం చేస్తున్నారేగాని ఈ వ్యవస్థను రద్దుచేయడానికి ఎందుకు ప్రయత్నించరు అని అడుగుతున్నాను. ఈనాడు ఒరిస్సా రాష్ట్రంలో ఈ పంచాయితీ వ్యవస్థలు వారు రద్దుచేసుకున్నప్పుడు అక్కడ పాలన చక్కగా నడుస్తున్నది ప్రభుత్వానికి తగిన రాబడి వస్తున్నది. అది మీరు ఎందుకు అనుసరించరాదు? దేశంలో ఆర్థిక అసమానత్వం పెరిగిపోతున్నది. ప్రజలు పన్ను బాధ భరించలేక చస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో గ్రామీణ వ్యవస్థలు పునరుద్ధరించడానికి పంచాయితీ సమితులు సర్పంచిలు అని కొత్తగా నామకరణం చేశారు. మా ప్రాంతంలో సర్పంచి అంటే

అర్థం కావడంలేదు. ఇదివరకు పంచాయితి అధ్యక్షులయినవారు ఇపుడు పంచాయితి సర్పంచి అంటున్నారు. సర్పంచి అనలేక పంచాయితి సర్పాడు అంటున్నారు అంటే ఇవి కాటువేస్తే పూర్తిగా కృశించి నశించి పోతారట. యీ పంచాయితిరాజ్ వ్యవస్థ వారికి భయం కలిగిస్తున్నది అటువంటి వ్యవస్థతో మీరు పాలన చేస్తున్నారు. ఈ నాడు పరిపాలనా యంత్రాంగానికే డబ్బులేదని చెబుతున్నారే యీ దేశంలో అభివృద్ధి కార్యక్రమాలు ఎలా కొనసాగించగలరని అడుగుతున్నాను. పరిపాలనా యంత్రాంగానికి జీతభత్యాలు చెల్లించడానికి అనేక గ్రామాలకు వెళ్ళినప్పుడు అక్కడ గ్రామసేవికలు, ముఖ్య సేవికలు, హెల్తు విజిటర్సు అనేకమంది జీతాలు రావటంలేదని అల్లో గిల్లో అంటున్నారు. అటువంటప్పుడు ఈ వ్యవస్థను ఎందుకు ఉట్టి గట్టుకుని ఊరేగుతున్నారని అడుగుతున్నాను. గ్రామ సేవికలు ఎందుకు? వారుచేసే ఘనకార్యం ఏమిటి? ముఖ్య సేవికలు ఎందుకు? హెల్తు విజిటర్సు ఎందుకు చెప్పండి హెల్తు విజిటర్సు గ్రామాలలో కుటుంబ నియంత్రణ అమలు చేయడానికి ప్రచారకులుగా నియమిస్తున్నారా మీరు? అక్కడకు పోయి విచారిస్తే వినడానికి చెప్పడానికి వీలులేని వార్తలు వినవలసిన దుర్గతి కలుగుతోంది. గ్రామాలలో ఉన్న నైతిక విలువలు పూర్తిగా పొగొట్టుకున్నాడు. వెనుక విశ్వామిత్ర మహాముని క్షత్రియుడయినా బ్రహ్మర్షిని మేనకను ఊర్వశిని చూచినతరువాత అందానికి దిమ్మ తెగులుపుట్టించట అలాగే ఈ గ్రామాలలోగ్రామసేవికలు ముఖ్య సేవికలు, హెల్తు విజిటర్సు వేరులు పెట్టి బస్తీలనుంచి ఆడవాళ్లను దిగుమతి చేసి గ్రామాలలో పునర్నిర్మాణానికి రోడ్డవాలంటి పంపిస్తున్నారా? అక్కడ వారు సౌభాగ్య నిర్మాణం చేయడానికి ఉపయోగపడుతున్నారా అని అడుగుతున్నాను. ఒక పర్యాయం మంత్రులుగాని సభ్యులుగాని గుండెపై చేయివేసుకుని ఆలోచిస్తే గ్రామీణ వ్యవస్థ యీ పంచాయితి వ్యవస్థ ద్వారా ఎలా కలుషితం అయిపోతోందో దానిని పూర్తిగా మార్చడానికి ఏమయినా చేయాలా లేదా అనేది తెలుస్తుంది. మీకు వినడానికి చెవులున్నాయి, చూడడానికి కళ్లున్నాయి కాని చెవులున్నా లేనట్లు నటిస్తున్నారు, కళ్లున్నా లేనట్లు నటిస్తున్నారు. ఎందుకయ్యా జరిగే పాపాలను అకృత్యాలను దాచిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు అని అడుగుతున్నాను. ఒక ఉదాహరణ చెబుతాను. మా జిల్లాలో జిల్లా పరిషత్తు పరిపాలన వ్యవస్థలు పరిశీలిస్తే చెప్పడానికి వీలులేదు. ఒకే ఒక ప్రాంతంలో అక్కడ పుట్టినవారు అనేక రకాలుగా ఉంటున్నారు, ఒకరు పాలితులు ఒకరు పాలకులు. ఒకరు వైవాహసంభూతులు. పరిపాలనా యంత్రాంగంలో ఉన్నవారు వారు ఏమి శిక్షితేనా జూల్మావా వేసి ఉద్యోగాలు ఊడబెరికినా రోజూ అనేకరకాలయిన ఉత్పర్వులు అక్కడ సృష్టించబడుతున్నాయి. వారు మొదట ఒక తల్లి సంతానంగా కనిపిస్తున్నారు. వెనుక పెత్తనానికి వ్యతిరేకంగా ఉన్నవారు సవతి బిడ్డలుగా పరిగణిస్తున్నారు. ఇలాంటి వ్యవస్థను ఎందుకు మీరు కొనసాగిస్తున్నారని అడుగుతున్నాను. మూడు సంవత్సరాలుగా ఉద్యోగాలు చేస్తున్న అనేకమంది ఉపాధ్యాయులు, గుమాస్తాలు, ఆఫీసర్సును వారి బుట్రగొరిగి పంగనామాలుపెట్టి ఇళ్లకు పంపించే ఉదంతం ఆ జిల్లా పరిషత్తు చేస్తుంటే ప్రభుత్వానికి అనేక రకాలయిన మొరలు పెట్టుకున్నా చెవులుండి వినకట్లు కళ్లుండి చూడనట్లు చేస్తుంటే యీ పంచాయితిరాజ్ వ్యవస్థవలన న్యాయం జరుగుతుందా అని అడుగుతున్నాను. ఇలాగ ఎన్నో యీనాడు యీ పాపం దాచిచూస్తూ చూడనట్లు, వింటూ వినకట్లు ఎన్నాళ్లు యీరాజ్యాన్ని

నడపగలుగుతారు అని అడుగుతున్నాను. న్యాయాన్యాయ విచక్షణలేని యీ పంచాయితీ రాజ్య వ్యవస్థమీద ఇంకనూ ప్రజలకు ఆశలు కల్పించి ఒక్కొక్క గ్రామంలో రైతులుగా ఉన్నవారు వ్యవసాయాలు మానుకుని ఇతర వృత్తులు మానుకుని పంచాయితీ వ్యవస్థ పట్ల కాస్తుందట. ఆ పట్ల తీసుకుని రినాలని అభిప్రాయంతో స్త్రీలు పురుషులు పంచాయితీ సమితుల చుట్టూ జిల్లా పరిషత్తుల చుట్టూ మూగే పరిస్థితి కల్పించి గ్రామాలలో ఉన్న వ్యవసాయవృత్తుల వైపు. కుటీర వృత్తులవైపు దృష్టి లేకుండా మార్చే పరిస్థితి కల్పించి దేశాన్ని పోకురి రాజ్యంగా రూపొందించడానికి ప్రయత్నించింది యీ పంచాయితి రాజ్య వ్యవస్థ అని చెబుతున్నాను ఎందుపల్లనించె ఒక్కొక్క రైతుగా ఉండేటటువంటివాడు. ఒక ఎద్దుతో సేద్యం చేసుకొనేటటువంటివాడు ఆనాడు ప్రొద్దస్తమానం పొలములో దెళ్లి పంటలు పండించు కొనే అవకాశము ఉండేది. కాని ఈ దినం పంచాయతీ సభ్యునికి గాని పంచాయతీ సర్పంచుకు నేను వోటు ఇచ్చానని గనుక నేను ఈ పంచాయతీ చుట్టూ వెళ్ళితే నాకు కావలసిన రుణాలు దొరుకుతాయి. కావలసిన grants దొరకుతాయి. అనేక రకాలుగా నేను పంచాయతీ ప్రెసిడెంటు చుట్టూ లేక వారి జీపులలో తిరగడానికి వీలు అవుతుందని చెప్పుకొనేటటువంటి దురవస్థ కలిగింది గ్రామాలలో ప్రతి voter ఈనాడు లంచ గొండితనంతో మారిపోతున్నాడు దేశవ్యవస్థ అంతా అధ్వాన్నం అవుతోందని నేను చెప్పడానికి సాహసిస్తున్నాను. జిల్లాలలో ఉండే అధికారులకు ఏదైనా ప్రాంతాలకు వెళ్ళి పరిస్థితులు తెలుసుకోడానికి మీకు జీపు ఇవ్వడానికి గతిలేకపోయిందే, ఒక్కొక్క పంచాయతీ సమితికి ఒక్కొక్క జీపు కొనుంబెట్టి అక్కడ ఉన్నటువంటి పంచాయతీ రాజ్‌ను వూరేగించడానికి, గ్రామ గ్రామంలో తిరగడానికి ఎలా మీకు జీపులు వచ్చినాయని నేను అడుగుతున్నాను. దానికి కావలసిన petrol గాని, దానికి కావలసిన ఖర్చులుగాని ప్రభుత్వము నెల ఒక్కంటికి ఏంత భరిస్తుందని నేను అడుగుతున్నాను దేశములో డబ్బులేదుఅంటున్నారుకదా. మరిఈ అవస్థఎందుకు? ఈ జీపులు ఎందుకు రద్దు చేయరు? ఎందుకు దానిని అలాగే కొనసాగిస్తున్నారు? ఆ ఆవస్థనుంచి మీరు మార్చుకోరు. దానిని అలాగే కొనసాగించుకొంటూ పోతున్నారు. ఇదంతా మీకు తెలిసి చేస్తున్నటువంటి తప్పులు కావా? అవన్నీ కూడా తెలియకుండా నటించడం న్యాయమా అని నేను అడుగుతున్నాను. ఈ జీపులు ఉన్నందువల్ల గ్రామాలలో ఏమైనా అభివృద్ధి సాధించగలుగుతున్నారా? ఈనాడు ఏమైనా అధికంగా ఉత్పత్తి చేయగలుగుతున్నారా? ఏ యే సమితులలో ఎంతెంత ఉత్పత్తి చేయగలిగినారో చెప్పండి. దానికి బదులుగా పక్షపాతాలు పెంచగలిగినారు, నిరుద్యోగ సమస్యను పెంచగలిగినారు, ఖర్చులు పెంచగలిగినారు, పోమరితనాన్ని పెంచగలిగినారు, వట్టి అక్రమాలను పెంచగలిగినారుగాని ఈ పంచాయతీరాజ్ వ్యవస్థలో నీతిని, న్యాయాన్ని, ధర్మాన్ని మీరు పెంచగలిగిన పరిస్థితి ఎక్కడా కన్పించడం లేదని నేను మనవి చేస్తున్నాను. ఇలాగే గ్రామాలలో రైతులకు రుణాలు కావలసి వస్తే ఎవరి దగ్గరకు వెళ్ళాలి? బాధ్యత గలిగిన అధికారి దగ్గరకు కాదు అతడు వోటుఇచ్చిన Surpunchను పట్టుకోవాలి, ఆ పంచాయతీ సమితి చుట్టు ప్రదక్షణ చేయాలి. వారికి నానా రకాలు సేవ చేయాలి, వారి చుట్టు తిరగాలి. B. D. O. కు మంజూరుచేసే అధికారంలేదు. ఏమి అతడు చాలడా? కాళ్ళారు చాలడా? వారికి రుణాలు మంజూరుచేసే అధికారం

లేదు. ఇలా వేలిముద్ర వేసేటటువంటి పంచాయతీ సర్పంచులు శిక్షణాలు మంజూరు చేసేటటువంటి పథకాలు మీరు అమలు జరుపుతున్నారే మరి ఈ విధంగా దేశంలో వ్యవసాయాభివృద్ధి ఎలా సాగించగలుగుతారో చెప్పండి. సంవత్సరం పొడుగునా ఒక 500 రూపాయలు రుణాలు కోసేటటువంటి రైతు ఆ ఆఫీసుల చుట్టు తిరిగిన తరువాతకూడా అతనికి రుణాలు మంజూరు చేయించలేక పోతున్నాము. అటువంటి పరిస్థితిలో తిరిగి తిరిగి చుదకు మీరు ఇచ్చే 500 రూపాయలు ఇవన్నీ ఖర్చులు క్రిందనే సరిపోతున్నాయి. అటువంటప్పుడు తిరిగి ఆ రుణాలు చెల్లించుకొనేదానికి ఎలా అవకాశం ఉంటుందో మీరే చెప్పండి ఇలాంటి దురవస్థతో కూడుకొనినటువంటి పంచాయతీ వ్యవస్థను కొనసాగిస్తూ, మహాత్మాగాంధీగారు ఈ పంచాయతీరాజ్ అనే నినాదం ఇచ్చినాడు. అదే రామరాజ్యం, అదే ప్రజారాజ్యం అని మీరందరు వేదికలమీద కుష్క ఉపన్యాసాలు చేయడం, కాని ఆచరణలోకి వచ్చేటప్పటికి ఘోర పరాజయం పొందినారు అనేది మీరు ఎందుకు అంగీకరించరని నేను అడుగుతున్నాను. అటువంటప్పుడు, ఈ విషయంగురించి మరొకసారి మీరు ఆత్మపరిశోధన చేసుకోండని మంత్రిగారిని కోరుతున్నాను. మీరు మీ కొంకు ఎన్నో పర్యాయాలు త్యాగము చేసి వుండవచ్చు. ఆ త్యాగాన్ని ఒకసారి స్మరించుకొనినప్పుడు, ఈనాడు మీరు నడుపు తున్న ఈ పరిపాలనా యంత్ర విధానము ఈ పంచాయతీ వ్యవస్థయొక్క తీరుతెన్నులు ఆలోచించినప్పుడు, అది పాపహేతువుగా అన్యాయంగా, అక్రమంగా మీ దృష్టికి కనిపించలేదా ? అటువంటప్పుడు దానిని మార్చుకోడానికి ఎందుకు ప్రయత్నం చేయరు అని నేను అడుగుచున్నాను. పోగా పంచాయతీ ఎన్నికలు వాయిదాలు వేస్తున్నారు. ఎందువల్లనంచె, తెలంగాణాలో ఏదో అల్లరులు జరుగుతున్నాయి, అసంద్భంగా వున్నవి. అందువల్ల ఇక్కడ ఎన్నికలు వాయిదావేస్తున్నామని అంటున్నారు. కాని రేపు ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాలోనో లేక చిత్తూరు జిల్లాలోనో ఏదైనా గడబిడలు జరిగినట్లయితే, ఇలాంటి అలజడులు ప్రారంభమైతే మళ్ళి అక్కడ ఎన్నికలు వాయిదా వేసుకోరు అనేటటువంటి హామీని ఇవ్వమని అడుగుతున్నాను. ఎక్కడైతే పంచాయితీ ఎన్నికలలో మళ్ళీ మీరు విజయాన్ని సాధించలేరని భయము ఉన్నదో అక్కడ ఈ ఎన్నికలు వాయిదా వేసుకోవడం అనేది సాధనగా తీసుకొంటున్నారేగాని మరొకటి కాదని చెప్పుతున్నాను.

తరువాత, ఈ టీచర్లు విషయములో వారు స్కూలు ఫైనల్ వరకు చదువు కొని రెండేళ్లు శిక్షణ పొంది గ్రామాలలో వారు ఉద్యోగాలు చేస్తూ ఉంటే, వాళ్ళలో వారు పంచాయతీ సర్పంచ్‌గా ఉంటే ఆ స్కూలుకు వెళ్ళి విజిట్ చేయవలసినటు వంటి అవసరం ఏమిటి ? వారు ఈ రోజు స్కూలుకు వెళ్లుతున్నారా లేదా అనా, లేక వారు స్కూలు ఫైనల్ పాస్ అయినారా లేదా అనా, లేక వారు శిక్షణ పొందినారా లేదా అనా, ఎందుకు ఈ స్థాయిలో కూడా వారి మీద అజమాయిషికి మీరు చట్టములో అవకాశాలు ఏర్పాటు చేశారు ? ఇది ఉన్నత సాంప్రదాయాన్ని, మర్యాదలను మీరు గౌరవించుతున్నట్లు అవుతుందా ? కాదు టీచరు అనే అతను ఈ దేశములో రాజులకు, మంత్రులకు, శాసనసభ్యులకు, అందరికీ కూడా గురుదేవుడు లాంటి వాడు. మీరు ధీనిని అంగీకరించలేకపోతే, అతనిని మీరు ఆదరించలేకపోతే, అతనికంట

తడిపెట్టేటట్లు చేస్తే, అతని పటుంబాన్ని సకసిక పర్యంతము మీరు కృశింపచేస్తే, ఈ దేశంలో శాంతి ఏ విధంగా కలుగుతుంది ? ఆ గురుకులంలోనైనా, ఒక ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పి వారు బోధించే పాఠాలు, వారు ఇచ్చేటటువంటి సందేశాలు, ఉపోద్ఘాతాలు, అవి మానవతా వైపుకు మళ్ళీ నడిపించడానికి అవకాశం ఉంటుందే గాని, అస్తమానము వారిని బదిలీల ద్వారా, లేక రివర్షన్స్ ద్వారా లేక ఊడబెరకడం ద్వారా మీరు రాజ్యం నడుపుతూ ఉంటేటప్పుడు ఈ దేశంలో శాంతి స్థాపనకు ఉపాధ్యాయ లోకము ఏ విధముగా మీకు సహకరిస్తుందని నేను అడుగుతున్నాను. అడుగడుగునా శైతాంగాన్ని లేక ఉపాధ్యాయులకు లేక ఈ దేశంలో ఉండే ఇతర ప్రజానీకానికి వినాశకరమైనదిగా ఈ పంచాయతీ వ్యవస్థ రూపొందించి కాబట్టి మంత్రిగారు మహాశయంతో ఈ పంచాయతీ రాజ్య పెద్దపట్టను రద్దు చేయవలసిందిగా నేను వారికి వినయపూర్వకముగా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. గుస్నాయ్య : అధ్యక్ష, పంచాయతీరాజ్ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భములో కొన్ని విషయాలు లఘు దృష్టికి తెస్తున్నాను. ఈ పంచాయతీరాజ్‌లో జిల్లా పరిషత్తులు, సమితులు ఈనాడు ఒక భోడన సమాజములాగా పెల్లుతున్నాయి. అధ్యక్ష, ఎందుకంటె దీనికి ఆరు కోట్లు రూపాయలు గ్రాంటు ఇస్తున్నారు. మరి, పంచాయతీ సమితులలోగాని, జిల్లా పరిషత్తులలోగాని, పేద వాళ్ళకు, మధ్య తరగతి రైతులకు, వారికి ఏవిధమైన సౌకర్యాలు లేకుండా సూటికి 30 మంది మాత్రమే దీనిని వినియోగించుకొంటున్నారు. ఇంకా, ఆ 30 మందిలో కూడా 15 మంది పెద్ద భూస్వాములుగాని, వ్యాపారస్తులుగాని వాళ్ళు కూడా మింగుతున్నారు. దీనికి చాలా సిబ్బంది ఉన్నది. కమీషనరు ఉన్నారు, జిల్లా లెవెల్‌లో జిల్లా అధికారులు ఉన్నారు, ఇంకా ఇతర గవర్నమెంటు ఆఫీసర్సు ఉన్నారు. మరి ప్రజాప్రతినిధులుగాని, అక్కడ దున్నుటుపంటి పేద ప్రజలుగాని చెప్పుకొనేటటువంటి కష్టసుఖాలు ఈ పంచాయతీరాజ్‌లో ఏవిధంగా రూడా నెరవేరలేదు అనే మాట నేను సవినయంగా, హృదయపూర్వకముగా చెప్పుతున్నాను. దీనికి చిన్న దృష్టాంతరము చెప్పుతున్నాను. పాతపట్నం తాలూకాలో అలాందిర్ అనే రోడ్డును శంకుస్థాపన ఇప్పటికి 10 సంవత్సరాలు అయిఉంటుంది. ఆ రోడ్డు 7 మైళ్ళు ఉంటుంది, అది పాతపట్నం నుంచి మెలియకుట్టి వెళ్ళడానికి ఆ రోడ్డు వేశారు. ఆ రోడ్డు విషయంలో అక్కడ ఉన్నటువంటి ప్రజానీకము, పంచాయతీ బోర్డు ప్రెసిడెండు మరి శాసనసభ్యుడుగా నేను ప్రజల తరపున రెప్రజెంట్ చేస్తే, ఇంత వరకు కూడా దాని విషయంలో ఏ మీ జ రగ లేదు. దాంట్లో ఒక మూడు మైళ్ళు ఏమో మన్ను రాయి రప్ప వేశారు, కొదమారోడ్డు ఆ విధంగానే ఉన్నది. ఆ రోడ్ లేనందు వల్ల ఒడిస్సా బోర్డర్‌లో ఉన్నటువంటి ఒర్లాకిమిడి మీదుగా ఆంధ్ర బండ్లుగాని, మనుష్యులుగాని వచ్చినపుడు అక్కడి పోలీసులు రెవిన్యూ అధికారులు మన ఆంధ్రవారిని అనేక ఇబ్బందులు పెడుతున్నారు. అది స్థానిక అధికారులకు తెలియజేసినప్పటికి ఆ రోడ్ గురించి ఇంతవరకు తగిన శ్రద్ధ తీసుకోలేదు. ఈ డిపార్టుమెంటుకు సంబంధించిన కమీషనర్‌గాని, ఉన్నత అధికారులుగాని ఇక్కడ ప్లేయిన్ ఎక్కి విశాఖపట్నంలో దిగి మంచి దండలువేసి, మంచి భోజనం పెట్టేవారి

ఇంటికి పోతారేగాని, అక్కడ సమీపంలో ఉన్న గ్రామాలకు వెళ్ళి అక్కడ పంచాయితీలలో జరుగుతున్న కార్యక్రమాలుగాని, అక్కడి పేదవారు ఎంతవరకు అభివృద్ధి చెందినారు అన్నదిగాని చూసిన పాపాన పోలేదు. మంత్రులు టూర్ వేసుకొని జిల్లా హెడ్‌క్వార్టర్స్‌కు వెడతారు. కాని ఆ ప్రక్కన ఉన్న పంచాయితీలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు చూసే ప్రయత్నం లేదు. అక్కడ ఇచ్చిన డబ్బు ఏ ఒకరిద్దరో ఉపయోగించుకొని, అక్కడ ఉన్న జనాభాకు కావలసిన సదుపాయాలు చేయటంలేదు. ఉద్యోగాల విషయంలో పంచాయితీరాజ్యంలో పేదవారికి రక్షణ లేదు. రోడ్స్ విషయంలో, దానుల విషయంలో చెరువులకు పునరుద్ధరణ విషయంలో పంచాయితీ రాజ్ ఇచ్చిన డబ్బు అక్కడ సద్వినియోగం కావటంలేదు. ఐదు సంవత్సరాలకు ఒకసారి యీ చిన్న నీటి వనరులకు పునరుద్ధరణ చేస్తున్నామంటున్నారు. ఈ చిన్న నీటి వనరులక్రింద ఖర్చు అయిన డబ్బు అసలు ఆ చెరువులు పునరుద్ధరణ చేయకుండా ఆ డబ్బును బిల్లు చేస్తున్నారు. దానిగురించి ఎంతోమంది సమితి ప్రెసిడెంట్స్‌పైన, ఎంతోమంది ఆఫీసర్స్‌పైన కంప్లైయింట్స్ వచ్చాయి. ఇప్పటికి ఒక సమితి ప్రెసిడెంట్‌నైనా రిమూవ్ చేశారా? ఒక్క ఆఫీసర్‌పైన అయినా ఏమైనా యాక్షన్ తీసుకొన్నారా? లేదు. సమితి ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో నూటికి నూరుపాళ్ళు అసలు పని చేయకుండా — చెరువులు పునరుద్ధరణ చేసినట్లు చెప్పి డబ్బు తీసుకొన్నప్పుడు — దానిపై కమీషనర్‌కు, జిల్లా కలెక్టర్‌కు పిటీషన్ పెట్టుకొంటే, వారు వెళ్ళి చూసి ఎంక్వయిరీచేసి ఎవరినైనా డిస్‌మిస్ చేశారా? అందువల్ల యీ పద్ధతిలో ఇచ్చిన డబ్బు వృధా అని మనవిచేస్తున్నాను. ఆ భజన సమాజంవారంతా కూర్చుని జీతాలు తీసుకోవటం, ఉన్న డబ్బు అంతా పంచుకోవటము తప్పితే ఏమీ పని జరగటంలేదు. గ్రామాలలో ఉన్న జనాభా అందరికీ — ఆ పంచాయితీలోను, పంచాయితి సమితులలోను ఉన్న డబ్బు ప్రతి తలకు రూపాయో, పది రూ.లో ఖర్చుపెట్టమని ఉంది. అసలు రెండు లక్షల జనాభా ఉంటే — ఒక 30 మందికి యీ డబ్బును వినియోగిస్తే అది ఏమైనా సబబుగా ఉన్నదా? పేదవారికి మధ్యతరగతి వారికి పని కావాలంటే ఆఫీసర్స్‌పైన అజ్మాయిషీ గట్టిగా ఉండాలి. ప్రజాస్వామ్యంలో అధికార వికేంద్రీకరణ చేశారు. ఇపుడు మొత్తం 300 కోట్ల రూ॥ లు ఖర్చుచేయటానికి మనం ప్రతిపాదించటానికి ఇస్తున్నాము. ఆ డబ్బు అంతా సమితులకు పోతున్నది. అక్కడ ప్రజా ప్రతినిధులు ఏ విషయంలో రిప్రజెంటేషన్ చేసినప్పటికీ అక్కడ ఉన్న సమితి ప్రెసిడెంట్ గాని, అధికారులుగాని ఏమీ అంగీకరించటం లేదు. ఇదివరకు శాసన సభ్యులకు సమితులలోగాని, జిల్లా పరిషత్‌లోగాని పోటీ చేసుకోనే అవకాశం ఉండేది. ఇపుడు శాసన సభ్యులు కంటెస్టు చేయకూడదు అనే పద్ధతి పెట్టారు దానివల్ల మరీ అధ్వాన్నం అయిపోతున్నది. అక్కడ లోకల్‌గా ఉన్న పెద్ద మనుష్యులే యీ పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్‌కు ఎలక్టు అయినందువల్ల యీ శాసన సభ్యులయొక్క కష్టసుఖాలే చూసినవారు ఎవరూ లేకుండాపోతున్నారు. శాసన సభ్యులు పంచాయితీ బోర్డులలో, సమితులలో, జిల్లా పరిషత్‌లలో పోటీ చేయకూడదు అనే నిబంధనను తీసివేసి మళ్ళీ మామూలు పద్ధతులు ఉంచటం అవసరము. జిల్లా పరిషత్ చైర్మన్‌లు ఇక్కడ శాసన సభ్యులుగా ఉంటే, ఇక్కడ సభ్యులు చెప్పే విషయాలను, వారియొక్క అభిప్రాయాలను వారు విని తమ జిల్లాలలోఅయినా సక్రమంగా చేయటానికి ప్రయత్నం

చేస్తారు కాబట్టి ఆ నిబంధన తీసివేయాలని కోరుతున్నాను. కోళ్ళ పందులు పెంపకం విషయంలో 40, 50 కేంద్రాలు పెట్టామని అంటున్నారు. ఈ పంచాయితీరాజ్యంలో గ్రామాలలో ఉన్న ఒక్క హరిజనుడికి కూడా యీ కోళ్ళుగాని, పందులుగాని దొరకలేదు. ఎక్కడైనా ఎవరో సోరుగలవాడికి, 4 ఎకరాలు భూమి ఉన్నవాడికి వీడైతే దొరికితే దొరికి ఉండవచ్చునుగాని ఎవ్వరు కొనుక్కోలేని, కోళ్ళు కొనుక్కోమని యీ పంచాయితీలకు సబ్సిడీకు ఇచ్చిన డబ్బు దుర్వినియోగమైపోయింది. గర్భిణి పెద్దగాని పేదవారిదగ్గరకు వెళ్ళి, ఎంతో డబ్బు ఉన్నట్లు సంతకం పెట్టించుకొని, వారికి భోజనానికి ఏ రూపాయి పాపాలో ఇచ్చి వారిని ఆదుకుంటున్నట్లు ఎట్ల కోరుకు ఇచ్చే 100 రూ. కోడి కొరకు ఇచ్చిన 10 రూ. తాయి స్వాహా చేస్తున్నాడు. అలా కాకుండా ప్రభుత్వమే డైరక్టుగా కోళ్ళుగాని, పందులుగాని కొని అక్కడ ఉన్న పేద జనానికి హరిజనులకు ఇస్తే ఆధికోర్పణ్ణికి బహ్మవ లేకుండాపోతుంది. కోళ్ళ పరిశ్రమలు పెట్టి వేలకు వేలు రూపాయలు కాజేసిన పెద్ద మనుష్యులకు ఆ డబ్బు యివ్వకుండా ప్రతి ఇంటికీ ఒక కోడి పంది యివ్వటము ద్వారా పేదవారు చక్కగా బ్రతకటానికి అవకాశం ఉంటుంది.

శ్రీ డి వెంకటేశం :—గుప్పెడుమ్యాగాడు ఒక కోడి ఇస్తా చాయి అంటున్నారు. ప్రభుత్వం 6 కోట్ల ఒక పుంజు ఇస్తున్నది, అది ఇప్పించమని కోరండి.

శ్రీ పి. గున్నయ్య : ప్రభుత్వం ఇచ్చినప్పటికీ అవి హరిజనులకు అందటం లేదు. హరిజనులకు నూటికి 15 రు. గిరిజనులకు నూటికి 3 రు. జనరల్ ఫండ్‌నుండి ఖర్చుచేయాలని ఉన్నప్పటికీ ఆ విధంగా ఏ పంచాయితీవారుగాని, ఏ సమితివారుగాని ఖర్చుచేస్తున్నారా అంటే లేదు. వారు ఆ విధంగా ఖర్చు చేస్తున్నారో లేదో మే 15వ తేదీలోగా జిల్లా పంచాయితీ ఆఫీసర్, జిల్లా పరిషత్ సెక్రటరీ గవర్నమెంట్‌కు తెలియజేయాలని ఉందిగాని, ఎక్కడైనా జిల్లా పంచాయితీ ఆఫీసర్ ఏ హరిజన పేటకైనా వెళ్ళి మీకు ఇది జరిగిందా, లేదా అని అడిగినట్లు ఉన్నదా? లేదు. ఈ నూటికి 15 వంతులు ఖర్చుపెట్టటానికి జిల్లా అధికారులు గట్టిగా ప్రోత్సహించి, అట్లా ఖర్చుపెట్టని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను ప్రజాస్వామ్యంలో పార్లమెంటులో హరిజనులకు రిజర్వేషన్ ఉంది. ఎం. ఎల్. ఎ సీట్స్‌లో రిజర్వేషన్ ఉంది. పంచాయితీబోర్డుమెంబర్స్‌గాకూడ రిజర్వేషన్ ఉంది. కాని సమితులలో, జిల్లా పరిషత్స్‌లో రిజర్వేషన్ అన్నది లేదు. మన రాష్ట్రం చాలా ఆదర్శమైన రాజ్యం. మన బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వం క్రింద నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్నది. గాంధీశతజయంతి ఉత్సవ సందర్భంలోనైనా, మన రాష్ట్రంలో రెండు మూడు జిల్లా పరిషత్‌లలో హరిజనులకు రిజర్వేషన్ ఇచ్చి, ప్రతి జిల్లాలో ఒక్కొక్క పంచాయితీ సమితిలో హరిజనులకు రిజర్వేషన్ ఇప్పించి, హరిజనాభ్యుదయానికి నూటికినూరు పాళ్ళు ప్రభుత్వం తోడ్పడాలని కోరుతున్నాను.

శ్రీ జి. శివయ్య :—అధ్యక్ష, సమాజాభివృద్ధి జాతీయ విస్తరణ సేవ, సాంఘికాభివృద్ధి కార్యక్రమాలకోసం కమ్యూనిటి డెవలప్‌మెంట్ స్కీమ్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత చేపట్టినది. దానివల్ల

మొదటకొంత మంచి పనే జరిగింది. దాని ప్రధాన ఉద్దేశ్యం—గ్రామసీమలలో వాటి యొక్క అభివృద్ధి కోసం పనిచేయడం అనే విషయం స్పష్టం. కొంతకాలం వరకు బాగానే పని చేసినది. ఈ రోజున పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్‌లు వీటికి డైరక్టుగా 6 కోట్ల 40 లక్షల రూపాయలు కాకుండా అనేక యితర స్కీమ్స్‌నుంచి—ఎడ్యుకేషన్ డిమాండ్‌నుంచి మెడికల్ అండ్ హెల్త్, ఫిషరీస్ యానిమల్ హజ్‌బెండరీ యిట్లా వేరియస్ డిపార్టుమెంట్స్‌నుంచి 36,50,34,500 రూపాయలు ఈ కమ్యూనిటి డెవలప్‌మెంటు స్కీమ్స్ అనే ఆధిపత్యం క్రింద ఖర్చుపెడుతున్నారనే విషయంకూడ మనం గ్రహించుకోవాలి. 36 కోట్ల 50 లక్షల రూపాయల చిల్లర మొత్తం దీనికి కలుపుకొన్నప్పుడు దాదాపు 43 కోట్ల రూపాయలు ఈ కమ్యూనిటి డెవలప్‌మెంటు యూజమాన్యం క్రింద ఖర్చు అవుతున్నదనే విషయం స్పష్టం. ఇంత డబ్బు ఖర్చు పెట్టేటప్పుడు— Now, I feel the Panchayat Samithis have become Post Offices to draw the sums and give them to some others to spend I cannot compare the present Panchyat Samithis working system to anything more than Branch Post Offices, and the Zilla Parishad is nothing but the main Post Office to receive sums from various Heads and distribute them to the different sources. అందుకని ఈ 15, 20 సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయితీ డిపార్టుమెంటును రి ఆర్గనైజ్ చేసి మంచి పద్ధతులలో గ్రామాభివృద్ధికి అనుకూలంగా పునర్నిర్మాణం చేయకపోయినట్లయితే ఖచ్చితంగా ఏమి ఉపయోగం ఉండదని నా మనవి

Lord Tennyson in 'Modern Age' said :—

"Old order changeth yielding place to new"

God fulfils himself lest one custom should corrupt."

పాత పద్ధతులను అట్లా ఉంచినట్లయితే అవినీతి సంఘంలోను ప్రపంచంలోను పెరుగుతుంది కాబట్టి అటువంటి పాత పద్ధతులను భగవంతుడే మారుస్తున్నాడని చక్కగా పొయటిక్ లాంగ్వేజ్‌లో చెప్పాడు. అట్లాగే ఈ 15, 16 సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ పద్ధతి మార్చకపోయినట్లయితే ఖచ్చితంగా ఈ ప్రజంట్ సిస్టమ్ చాల తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుందని, యిది కంప్లీట్‌గా ఫెయిల్యూర్ అవుతుందని మనవి చేస్తున్నాను. రీజినల్ యింబాలెన్సెస్ విషయం గురించి నాకు ఒకటి స్పష్టం అవుతున్నది. అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం సమాజాభివృద్ధి కార్యక్రమం క్రింద కేటాయించిన నిధులు యిదివరకు మాదిరిగానే ఆ యా సమితి అభివృద్ధి స్థాయి విలోమ నిష్పత్తిలో తలసరి ప్రాతిపదికపై విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. Funds will be released to the respective blocks on per capita basis in inverse proportion ఇటువంటి పద్ధతులపైన చేస్తున్నారు. మంచిదే, ఈ విషయంలో సందేహాలు కూడ వస్తున్నాయి. ఎట్లా చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. డెల్టా ఏరియాస్‌లో యిదే పద్ధతి పెట్టి, డ్రౌట్ ఆఫెక్టెడ్ ఏరియాస్‌కు యిదే పద్ధతి పెట్టినట్లయితే ఎట్లా అభివృద్ధి సాధిస్తారని నా సందేహం. ఇప్పుడు మైనర్ యిరిగేషన్‌కు వచ్చే మొత్తం యిక్కడ స్పష్టం చేశారు. ఈ సంవత్సరం 54 లక్షల 40 వేల రూపాయలు 15 లక్షల 53 వేల 904 ఎకరాలకు యిదే పద్ధతిలో పంచి పెట్టినట్లయితే per acre it comes only to Rs 3 50 nP.

అభివృద్ధి చెందినటువంటి ఏరియాస్‌లో మైనర్ యిరిగేషన్స్ ఉన్నాయి. అభివృద్ధి కానటువంటి చోట మైనర్ యిరిగేషన్స్ ఉన్నాయి. అదే నిష్పత్తిలో పెట్టినట్లయితే ఏ విధంగా అభివృద్ధి అవుతుంది అభివృద్ధి కాని ప్రాంతంలో అనే విషయం ఆలోచించుకోవాలి. చిత్తూరు జిల్లా తీసుకుందాము. 54 లక్షల రూపాయలు రాష్ట్రం మొత్తం మీద కేటాయించారు. ఒక్క చిత్తూరు జిల్లాలో దాదాపు 603 స్పిల్ ఓవర్ వర్క్స్ 1,154 క్రొత్త మైనర్ యిరిగేషన్ వర్క్స్ ఉన్నాయి. వీటికి 32 లక్షల రూపాయలు కావాలని జిల్లాపరిషత్ అంచనా వేసినది. 32 లక్షల రూపాయలు లేక పోయినట్లయితే ఈ కార్యక్రమాలు పూర్తి కావు అని చెప్పడం జరిగింది. కాని మొత్తం మీద కేటాయించిన డబ్బు 54 లక్షల 10 వేల రూపాయలు అంచుకని ఈ కేటాయించిన డబ్బు సక్రమంగా లేదని, యిటువంటి విషయాలలో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ఆ యిరిగేషన్ డిమాండ్ పైన ఎక్కువ వత్తిడి చేసి ఎక్కువ డబ్బు కేటాయించడానికి ఎంత ప్రయత్నం చేస్తుందో నాకు అర్థం కాకుండా యున్నది ప్రభుత్వానికి జాయింట్ రెస్పాన్సిబిలిటి ఉన్నది కాబట్టి దేనికి దేనికి ఎక్కువ కేటాయించుకోవాలో దానికి ప్రయత్నం చేయకపోయినట్లయితే తీవ్ర పరిణామాలు తప్పక వస్తాయని నేను తమద్వారా ప్రభుత్వానికి చెపుతున్నాను. చిత్తూరు జిల్లాలో మేజర్ యిరిగేషన్ సోర్సెస్ లేవు మీడియమ్ యిరిగేషన్ సోర్సెస్ బ్రహ్మాండంగా లేవు. అట్లాగే మేజర్ యిండస్ట్రీస్ ఒకటి రెండు ఉన్నాయి. మొత్తం మీద ఆ జిల్లాలలో ఎటువంటి నదుల సౌకర్యం లేదు. The district is entirely dependent on minor irrigation sources and on industries. ఇటువంటి ప్రాంతాలకు కేవలం మైనర్ యిరిగేషన్ క్రింద రూ. 54 లక్షలు మాత్రమే కేటాయిస్తే మాకు 32 లక్షల రూపాయలు స్పిల్ ఓవర్ వర్క్స్ కావలసియుంటే ఎంత పంచి పెడతారు? అది సాధ్యం అవుతుందా? ఎప్పుడు డెవలప్ అవుతుంది? ఈ పద్ధతులలో యింకా 50 సంవత్సరాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం యిట్లా యున్నప్పటికీ కూడ అభివృద్ధి అవుతుందా? అభివృద్ధి కాదు. It is impossible to develop certain backward areas under the present Panchayatraj System because the entire developmental work for the backward areas is only within the scope of Panchayatraj. అందుకని ఈ పద్ధతి మంచిది కాదని పేరే విధంగా ఆలోచన చేయాలని మనవి చేస్తున్నాను. డబ్బులు లేవు అంటారు. I have given these suggestions in the debate on the 1967 budget to improve the financial resources for this Government. They never cared to contact us None have contacted us inspite of the concrete suggestions placed before the House. ఈ వనరులు ఏ విధంగా అభివృద్ధి చేయవలనో ఎవరినైనా సభ్యులను పిలిచి అడిగినారా? ఎప్పుడైనా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ పిలిచి ఎవరైనా మాకు సలహాలు యిస్తే మేము తీసుకుంటాము అని చెప్పారా? అదంతా ఏమి లేదు? The Ministry thinks that they are above human thinking. ఈ పద్ధతి మారకపోతే ఎంతమాత్రం కూడా మంచిది కాదని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

అధ్యక్ష. దీనిలో విలేజెస్ రీఆర్గనైజేషన్‌కు సంబంధించి చెప్పారు. ఈ గ్రూప్ ఇఒస్ ఎట్ విలేజ్ లెవెల్ అన్నారు. విలేజ్ లెవెల్ వర్క్‌ర్సును ఎందుకు రిక్రూట్ చేయడం? అభివృద్ధి కార్యక్రమాలను ఆచరణలో పెట్టడానికి. కాని

యిప్పుడు వీళ్ళుటంటున్నారు, వారిని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుగా, గ్రూప్ అఫ్ విలేజెస్‌కు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్సుగా వేస్తాం అంటున్నారు. ఈ పద్ధతి ఇప్పుడు ఎందుకు వచ్చింది, Now, we should know the reason why we are entrusting the executive affairs to village panchayats Is it because they do not have sufficient work in the villages ?

Let us consider about Primary Health Centres. Whatever amount is available you dump it in the Cities. You only think in terms of teaching colleges You do not know how the rural population are suffering in the rural areas for want of facilities. I am not protesting about money spent in urban areas, but at the same time you cannot ignore the rural population Once the rural population revolts, this Government will be torn to pieces. They should not force it on them. It is becoming intolerable. The Ministers come from the rural areas and are neglecting these very areas. We have only one primary health centre in each block.

I shall give you one concrete suggestion. If you can adopt this, we can get about 2,000 Primary Health Centres. My suggestion is this. We have unemployed Doctors. Why not bring in a new system? You bring in a new Rule that every Medical Graduate has to necessarily serve in the rural areas. Let us try to give them Rs. 300 or Rs. 350 as a fixed salary, for a one-year period. We shall get not less than 2,000 doctors. Next you give about Rs. 50 for the Compounder because in the Samithi you have fixed Rs 50 to Rs. 70 or something like that There are many people in the rural areas who are prepared to work if they are not disturbed from their places. One Doctor should function not only as Doctor but as Compounder. For each Firka there should be one Primary Health Centre. With about Rs. 350 for the Doctor's salary and Rs 250 for medicines for each dispensary, on Taluk basis it comes to about Rs. 64 000, on District basis it comes to about Rs. 64,000 and for the entire State we may have to spend about Rs. 1,28,00,000. This is not a big sum when we are thinking of serving about 4 crores of people in the rural areas. Is it not possible for Government to consider giving more medical aid to the rural population ?.

Here I can tell you one more thing. We have got one Training Centre over which we are spending Rs. 1.5 lakhs and another for Gram Sevaks We do not want more Gram Sevaks These can be abolished. We are getting subsidies from the Medical Department for rural areas. All this comes to about Rs. 20 lakhs. Is it not possible for us to adjust Rs. 1 crore more from about Rs. 250 crores of our budget and save the rural population and provide them medical aid ? Can we not think about it ? We are ready to give a building and also accomodate the Doctor in a small building. It is the Panchayatraj Department which has to play an important part for the uplift of the rural population. If this cannot be done this country will be ruined and the Government will have to bear the responsibility.

(శ్రీ వెంకటసుబ్బయ్య : —అధ్యక్షమహాశయా, ఈ పద్దుక్రింద చాలా ఐటమ్స్ వున్నాయి. పశుసంపద, ఆరోగ్యం, విద్య.. .చాలావున్నాయి. ఇందులో 3 కోట్ల 77 లక్షలు ఆసలు స్టాఫ్‌కే పోతుంది. ఇందులో నగంకూడా సమాజఅభివృద్ధి

కార్యక్రమాలక్రింద ఉపయోగపడేట్లుగా లేదు. చాలామంది సభ్యులు మా జిల్లాపరిషత్తుల గురించి, పంచాయితీ సమితులగురించి చిపులంగా చెప్పారు. ముఖ్యంగా సరసింహం గారు చెప్పినట్లుగా యీ సమితులు ఎవరిలా? అనే అనుమానం నాకుకూడా వస్తున్నది. ఈ ట్రాన్స్‌ఫర్స్ విషయం చాలా శోచనీయంగా తయారైంది. 68-69లో రెండు మేల అయిదువందల ట్రాన్స్‌ఫర్స్ జరిగాయి. అంటే ఒక్కొక్క ఎంప్లాయీస్ మూడుసార్లు ట్రాన్స్‌ఫర్ చేసివుండారి అదేమాదిరిగా పంచాయితీసమితులలోకూడా చాలా హోరాహోరి జరుగుతూవున్నాయి. మా జిల్లాపరిషత్తునుంచి ఒక మెమొరాండం ప్రభుత్వానికి యిచ్చివున్నాం. ప్రభుత్వం ఎందుకని నోటీసు యివ్వదో నాకు అర్థం కావడంలేదు. పొనెల్ లిస్ట్సులో ఎన్ని అవకతవకలు జరుగుతున్నాయో చెప్పలేము. ఇప్పుడు పేరు వుంటుంది. రెండు నెలల తరువాత పేరు కనబడదు. ప్రభుత్వమే ఆ లిస్టు యిక్కడకు రీసుకుపచ్చి, సక్రమంగా వారికి నౌకరీలు యిచ్చేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. శివ్వయ్యగారు ప్రైమరీ హెల్త్ సెంటర్స్ గురించి చాలా చక్కని సలహాలు యిచ్చారు. ఇవి నామమాత్రంగా వున్నాయి. బిల్డింగ్సులేవు, మందులులేవు, స్టాఫ్‌గూడా సరిగాలేదు ఆ పరిస్థితిని చక్కబరచవలసినదిగా కోరుతున్నాను. రూరల్ డిస్పెన్సరీస్ యింకా చాలా హోరమైన పరిస్థితిలో వున్నాయి. ఫండ్స్ లేవు డాక్టర్, మిడ్‌వైఫ్ వచ్చి కూర్చుంటారు. వారు చేసే పనేమీలేదు. అని చక్కగా పనిచేసే విధంగా చూడవలసినదిగా కోరుతున్నాను. చిన్న నీటి వనరుల విషయమున్నది. 350 రూపాయలతో ఒక చెరువు ఎట్లా బాగుఅవుతుందో నాకు అర్థంకావడం లేదు. దానికి ఒక సొల్యూషన్ కనిపెట్టవలసినదిగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. రోడ్సు విషయం శోచనీయంగా వుంది. బాక్సును మూడురకాలు చేశారు ఒకటి బ్యాక్‌వర్డ్, రెండు ఆర్డినరీ, మూడు ఫార్వర్డ్. బ్యాక్‌వర్డువాటికి 10% కంట్రిబ్యూషను అన్నారు, ఆర్డినరీలో 33⅓ పర్సంట్, ఫార్వర్డులో 50% అన్నారు. మా వెంకటగిరి బ్లాక్ బాక్‌వర్డ్ అయినా ఆర్డినరీ చేశారు. రోడ్సు నిర్మాణంకోసం ఇచ్చిపరికుపున్న 10% క్రింద వర్కు ఆర్డర్ యిచ్చారు. ఆ ప్రకారం రెండుమూడు బిల్లులు తీసుకున్నారు. ఇప్పుడు మొత్తం వర్కుకు 33⅓ పర్సంటు చొప్పున కట్ చేస్తున్నారు. అక్కడ వాళ్ళు కోర్టుకు పోవడానికి సిద్ధంగా వున్నారు ప్రభుత్వం ఆలోచించి దీనికి ఒక సదుపాయం కనిపెట్టవలసిందిగా కోరుతున్నాను డ్రింకింగ్‌వాటర్ స్కీమ్సు విషయం వుంది. పంచాయతి సమితిలో ఫస్టు స్టేజి అయిపోయింది, సెకెండు స్టేజి అయిపోయింది థర్డు స్టేజివుంది. మా తాలూకాలో 210 గ్రామాలువుంటే ఫస్టు స్టేజిలో వేసిచేశారు, సెకెండు స్టేజిలో ఫండ్సు బ్రహ్మాండంగా వున్నాయి, కాని డ్రింకింగు వాటర్ వెల్స్ ప్రసక్తిలేదు. ఇప్పుడు వందగ్రామాలలో మంచినీటి బావులు లేక బాధపడుతున్నారు దీనికి ప్రత్యేకంగా ఎక్కువ ధనాన్ని కేటాయించవలసిందిగా కోరుతున్నాను. రూరల్ వాటర్ సప్లయి విషయం వుంది. మంత్రిగారు సమాధానంలో స్పిల్ ఓవర్ పర్కును మాత్రం కంప్లీట్ చేస్తామన్నారు. స్పిల్ ఓవర్ పర్కును ఎప్పుడు ఆపుతాయో—శోచనీయంగా వుంది. అసంపూర్తి పనులను అయినా పూర్తిచేయవలసిందిగా మనవిచేస్తున్నాను. కొన్ని పంచాయతీలలో లక్షల రూపాయలది డబ్బు వుంది. రూరల్ వాటర్ సప్లయి స్కీములకోసం పరిశీలనకోసం మూడు సంవత్సరాలనుంచి పైవారిని అడుగుతుంటే వారికి పరిశీలను యివ్వడానికికూడ తీరికి లేదు. వారి డబ్బు వారు ఖర్చు చేసుకుంటామంటే పరిశీలను

కూడ యివ్వడంలేదు. త్వరగా దీనికి పర్మిషను యిప్పించి ఆ పని పూర్తిచేయించ వలసిందిగా కోరుతున్నాను డైరక్టరేట్ ఆఫ్ పంచాయత్స్ గురించి చెప్పారు. మంత్రిగారు రిలెక్చరులకు ఆలోచిస్తామన్నారు, సంతోషం. మునిసిపాలిటీలో సమితుల సంఖ్య సుమారు 100 వుంటుంది. తాలూకాను ఒక సమితిగా చేస్తే కొంత ఖర్చు తగ్గుతుంది. గున్నయ్యగారు రిజర్వేషను సంగతి చెప్పారు. ఇది చాలా శోచనీయం. మా జిల్లాపరిషత్తులో నేనూ, వేమయ్యగారూ 5 సం రములలో వున్నాం. మేము 15%, 3% ఆ లెక్కలలో వేడిగా చేయించాము. ఎక్కౌంట్సు ఆఫీసర్ వేరుగా చేశారు, కాని ఖర్చుమాత్రం ఎక్కడా హరిజనులకు పెట్టినట్లులేదు. ప్రభుత్వం వారు జాగ్రత్తగా పరిశీలించి 15%, 3% జిల్లాపరిషత్తులకు సమితులకు జనరల్ ఫండ్సు నుంచి కేటాయించవలసిందిగా ప్రార్థిస్తున్నాను బల వర్ధకాహార కేంద్రాలుగా 45 బ్లాకులు తీసుకున్నారు. గున్నయ్యగారు పెట్టలు, పుంజులూ పెద్దవి యిస్తే బాగుంటుందన్నారు. ఇది ఉపయోగకరమైనదిసుంటిదే. దీనిని ఇంకొక మార్గంగాకూడా ఉపయోగపరిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. పంచాయతి సమితులకు, పంచాయతీలకు ఆడిట్ వున్నది. అది నామ్‌కేవాస్తేగా వున్నది. ఆడిట్ సరిగావుంటే భోంచేయడానికి తక్కువ అవకాశం వుంటుంది. ఆడిట్ సరిగా చేయించి, దుర్వినియోగం కావడానికి అవకాశంలేకుండా చేయాలని ప్రార్థిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి :—అధ్యక్షా, ఈ పంచాయితీరాజ్ వ్యవస్థ ప్రజా క్షేమానికి ఏర్పాటు చేయబడిందని ప్రభుత్వం చెప్పినా వాస్తవంలో గ్రామీణ ప్రజాజీవితం యీ భూస్వాములు, పెట్టుబడిదారుల చేతులలోనే స్థిరంగా వుంచి వీరిని మరింత బిగించడానికే ఉపయోగపడుతున్నది. ఇదే ప్రభుత్వంవారి ముఖ్యోద్దేశమన్నమాట. ఎలక్షనులలో పంచాయితీ ప్రెసిడెంటుగా ఆ గ్రామ భూస్వాముగాని, వడ్డీ వ్యాపారస్తుడుగాని, పెత్తందారుకాని వస్తాడుకాని వారి ప్రత్యర్థి—సాధారణ వ్యక్తి రావడం నూటికి 90 పంచాయితీలలో లేదు. ఒక్కొక్క వార్డులోను వేలకువేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు, అక్రిత్యాలు, తప్పులు ఆఖరుకు హత్యలుకూడా చేస్తుంటారు. పంచాయితీ ఎన్నికల మూలంగా గ్రామాలలో ఏర్పడిన కక్షలు నిరంతరం సాగుతూనే వుంటున్నాయి. పంచాయితీరాజ్య వ్యవస్థ చరిత్ర సమీక్షచేస్తే నూటికి 90 పంచాయితీలలో సామాన్య వ్యక్తులు సభ్యులుగా, సర్పంచిలుగా రాపడంలేదనేది అనుమానం లేకుండా తెలుస్తుంది. సమితి ప్రెసిడెంట్లతో ఎన్నికైనవారు జిల్లాపరిషత్తు అధ్యక్షులు అంటారు. ఇది ప్రజాస్వామ్యమా? ప్రజాస్వామ్యం అంటే 18—20 సంత్సరాల వయోజనుల ప్రాతినిధ్యంమీద పంచాయితీ సమితి ప్రెసిడెంటుకాని, జిల్లా పరిషత్తు ప్రెసిడెంటుగాని ఎన్నిక అయితే అది ప్రజాస్వామ్యం కాగలదు. కాని, ఇది ప్రజాస్వామ్యం కాదు. ఇది ప్రజాస్వామ్యానికి సమాధికట్టడమే అవుతుంది. పంచాయతి సమితుల ఎన్నికలలో రెండు కాంపులు ఏర్పడతాయి. బెంగుళూరో, హైదరాబాదో ఆ సభ్యులను ఎత్తుకు పోవడంకూడా జరుగుతుంది. కిడ్‌నాపింగ్ కేసెస్‌కూడా జరిగి డబ్బు, బలం సర్వస్వం ఉపయోగించి సమితి ప్రెసిడెంట్లుగా ఎన్నిక కావటం చూస్తుంటాము. ఇటువంటి పోటీలలో సామాన్యుడు నెగ్గగలడా? సమితి ప్రెసిడెంటుగా సామాన్య ప్రజల ప్రతినిధి రావడం అసంభవం, గ్రామ సర్పంచిలగానూ, జిల్లాపరిషత్తు అధ్యక్షులనుకూడా ఎక్కడో ఒకటి, అరచోట తప్ప సామాన్య ప్రతినిధులు రాలేరు. ఈ పంచాయితీరాజ్ వ్యవస్థ ఏర్పడినప్పటినుంచీ జరిగిన ఎన్నికల చరిత్ర చూస్తే గ్రామాలలో పెత్తనంచేసే

భూస్వాములే యీ అధికారాన్ని చేతిలో పెట్టుకుంటున్నారు. ప్రజాజీవితానికి సంబంధించిన అన్ని శక్తులూ తమ చేతుల్లో పెట్టుకొని అందరినీ తమ యిష్టం వచ్చినట్లుగా నడిపించడానికి వీలుకలిగించే వ్యవస్థ ఇది అనేది నిర్వివాదం. ఇది ప్రజాక్షేమానికి ఉపయోగపడేది కాదనటకూడా ప్రభుత్వానికి తెలుసు పీటివల్ల మైనరు యిరిగేషను, మేజరు ఇరిగేషను, విద్య, చిన్న పరిశ్రమలు, వ్యవసాయాభివృద్ధి—ఏదీకూడ జరగదు. వీటిద్వారా జరిగేది ఏమంటే—యీ ప్రజలు చైతన్యవంతులైతే మన పెత్తనం ఊడిపోవచ్చు, కాబట్టి ప్రజల జీవితానికి సంబంధించిన ప్రతి అంగాన్నికూడా తమ చేతిలో పెట్టుకోవాలని యీ పాలకవర్గం దూరదృష్టితో చేస్తున్న పని యిది. యిందుకోసం అవి ఉపయోగపడుతున్నాయి కమిటీలు, రిపోర్టులు—ఇట్లా కొన్ని కాలాలపాటుతమ అధికారాన్ని గట్టిగా ధృఢతరం చేసుకోవడానికి మాత్రమే యీ పంచాయితీరాజ్ వ్యవస్థను రూపొందించి ఇది మహాపవిత్రమైనది, ప్రజలకు క్షేమకరమైనది అని చిత్రించుతున్నారు. ఈనాడు పంచాయతి సమితులవలన ప్రజలకు ఉపయోగం వున్నదా? పంచాయతి వ్యవస్థలో యీ డబ్బంతా తమ ఆశ్రితులకు, తమకు ఓట్లు యిచ్చేవారికీ. తమ ఏజెంట్లు కొద్దిమంది బాగుపడడానికే ఉపయోగించుకుంటున్నారు కాని ప్రజలకు ఉపయోగం లేదని అందరికీ తెలుసు. సమితులద్వారా ఏమైనా అభివృద్ధి జరుగుతోందా? ప్రాథమిక విద్య సమితుల చేతిలో పెట్టారు మొట్టమొదట పునాదిలో వారి చేతిలో పెట్టితే సరైన సాండర్డు వస్తుందా? టీచర్సు సమితి ప్రసిడెంట్ల చేతిలో వుంటారు, బదిలీలవుతాయనే భయంతో, సమితులకు జీపులు వున్నాయి. సమితి ప్రసిడెంట్లు వాటిని తమ సొంత పనులకోసం ఉపయోగించుకుంటున్నారు. పెట్రోలు, రిపేర్సు, మెయింటెనెన్సు అంతా పంచాయతి సమితులనుంచి ఖర్చు పెట్టుతున్నారు. ఎప్పుడైనా వారు ప్రాథమిక పాఠశాలలకుపోయి టీచర్సు సక్రమంగా తమ విధులను నెరవేరుస్తున్నారా లేదా అని ఎనికీ చేస్తున్నారా? అదేమి లేదు కర్నూలు జిల్లా పత్తికొండ తాలూకాలో కొన్ని వేల రూపాయల ఖర్చుతో గ్యారంటీగా నీరిచ్చే సప్లయి ఛానెల్సు వుంటే. వాటిని ఎందుకు త్రవ్వడంలేదు? పెర్మిషన్ యిబ్బందుచున్నాయని, పి డబ్లు. డి. శాంక్షను కావాలని ఏవో సాకులు చెబుతూ కాలం గడుపుతున్నారుకాని ఇంతవరకూ అతీ గతీ లేదు. కరువు నివారణకొరకు కొన్ని కోట్ల డబ్బు కావాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ స్టాఫ్ కావాలన్నారు. ఎస్టిమేట్సు తయారు చేసారు. వచ్చిన డబ్బులో సగం వారు సగం పంచాయితీరాజ్ ప్రసిడెంట్లు పంచుకున్నారు. కూలీల జీవనోపాధి కల్పించే ఉద్దేశంతో 18 కోట్లు ఖర్చు చేస్తున్నాము అన్నారు. ఆ డబ్బులో 9-10 కోట్లు ఇంజనీరింగ్ స్టాఫ్ సగం పంచాయితీ సర్పంచులు కాజేసారు, కంట్రాక్టర్లు మధ్య వర్తులుగా ఉన్నవారు కాజేసారు. కూలీల జీవనోపాధికై రిలీఫ్ వర్క్సుకు ఖర్చు చేస్తామని వైకి అంటున్నారు పంచాయితీరాజ్‌కు అప్పగించారంటే తమ గ్రూపు మనుష్యులకు తమ్ము అధికారంలో ఉంచేవారికి ఆశ్రితులకు ఉపయోగించడానికి వీలైనది. వారు ఈనాడు ధనవంతులైనారుతప్ప సామాన్య కూలీలకు ఉపయోగపడలేదు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఉపయోగపడుతుంది? గ్రామీణ భూస్వాములకు పెత్తనదారులకు ఉపయోగపడుతుంది. వారి పెత్తనం చిరస్థాయిగా వుండడానికి ఉపయోగపడుతుంది. సి. డి. స్కీములు క్రింద అప్పులున్నాయి. సబ్సిడీలు అని చెప్పారు. ఇంతవరకు వాటికి సంబంధించిన వివరాలు చెప్పలేదు. మొత్తం గ్రామాలలో వసూలు చేస్తున్నారంటే ప్రభుత్వం అంటే ఎంత నిర్లక్ష్యమో తెలుస్తుంది.

వారిని మందలించడానికైనా పీలుస్నదా అంటే లేదు. పంచాయతీరాజ్ సంస్థలు వారి స్వంత ప్రభుత్వాలమాదిరి నడుస్తున్నాయి. స్వేచ్ఛగా విహారం చేస్తున్నారు. పంచాయతీ సమితులు చాలా అనర్థకంగా ఉన్నాయి. ప్రాథమిక విద్యను పరిషత్తులకైనా అప్పగిస్తే మేలని పునర్ఘాటిగా అనుకుంటున్నాను. పంచాయితీ సమితులక్రింద ఉపాధ్యాయులు పడే బాధలు అంత ఇంత కాదు. జీతాలు ఇవ్వరు. ఎరియర్సు ఇవ్వరు. ఇన్‌స్యూరెన్సు చేస్తే ఆ డబ్బు కూడా మింగేశారు వారు సంఘాలుగా ఏర్పడితే సంఘాలలో కీలకపాత్ర వహించేవారికి ఆమ్యామ్యా ఏదో పారవేయడం జరుగుతూంటుంది. అనవసరమైన ట్రాన్స్‌ఫర్సు చేయకూడదని జీ. వో. వచ్చినట్లు మాకు జ్ఞాపకం ఉంది. దానిని ఏ సమితి ప్రెసిడెంటైనా తెక్కచెదురుచేస్తున్నారా బి. డి. వో. సమితి ప్రెసిడెంట్లు చెప్పినట్లు వినవలసిందే. స్వంత బుద్ధితో ఎవరకు న్యాయమని తోచినట్లు పోవడానికి లేదు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ అభివృద్ధి తీసుకువస్తున్నాం అంటున్నారు కంపోస్టు ఎరువు శాస్త్రీయమైన పద్ధతి అంటారు ఇవన్నీ చెప్పడమేకాని వి. ఎల్. డబ్లు. కాని అగ్రికల్చరు డిమాన్‌స్ట్రేటరుకాని సామాన్యరైతువద్దకువెళ్ళి చెబుతున్నది లేదు. వారికి ఉపయోగపడుతున్నది లేదు ఎక్కడైనా కొద్దిసుండి ఉండవచ్చును. అసిస్టెంటు పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు అనే ఆయన ఏమి ప్రచారం చేస్తాడో తెలియదు. హాయిగా కాలం గడుపుతున్నాడు. విలేజి లెవేలు వర్కర్సు ఉన్నారు. ఏమి లెవెలు చేస్తున్నారో కాని పైన పనిలేదు. గ్రామ సేవకులు పని ఏమీ లేకుండా హాయిగా లాలసత్వంగా ఉంటూ గ్రామాలలో తగాదాలు పెంచుతూ వాటిని ఉపయోగించుకుని అసుధ పించే పంచాయతీ సమితులు తప్ప మరేమీ కాదు. ఇంతగా దుర్వినియోగం జరుగుతుండే ఈ పంచాయతీరాజ్ డిపార్టుమెంటును వ్యయకర్తసం పేరుతో ఎంత త్వరగా రద్దుచేస్తే అంత మంచిది. అది ఎట్లాగు మీదు చేయరు కాబట్టి కనీసం ప్రాథమిక విద్యనైనా సమితులనుంచి తీసివేసి డిపార్టుమెంటుకు అప్పగిస్తే మంచిది అట్లా కాని పక్షంలో కనీసం పరిషత్తులకైనా అప్పగిస్తే మంచిది. ఆ విధంగా చేస్తే అక్కడ టీచర్లు మంత్రిగారి పటాన్ని పెట్టుకుని పూజిస్తారు. వారు పడే బాధలు తగ్గుతాయి. విద్యకూడా అభివృద్ధి అవుతుంది. పిల్లలకు మంచి పునాది ఏర్పడుతుంది. డిపార్టుమెంటుకు అప్పగించండి. లేదా జిల్లా పరిషత్తుకైనా అప్పగించండి. కొంత మేలు ఉంటుంది. ఈ విషయాలు ఆలోచించాలని కోరుతూ విరమిస్తున్నాను.

(శ్రీ ఎన్. పి. నాగిరెడ్డి (మెదుకూర్) :— అధ్యక్ష, నేను పంచాయతీ రాజ్ డిమాండును బలపరుస్తున్నాను. పంచాయతీరాజ్ వ్యవస్థకు రూ 6,41,61,000 లు కేటాయించారు. ఇది చాలా స్వల్పం అనుకుంటాను. నేను మూడుసార్లు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగాను పంచాయతీ సమితి ప్రెసిడెంటుగాను పనిచేసాను. పంచాయతీరాజ్ విషయాలు ప్రజలకు చాలా అవసరమైనవి. చాలా మంచి పనులు వాటి క్రింద జరుగుతున్నాయి. వికేంద్రీకరణ పద్ధతి చాలా బాగా పనిచేస్తున్నది. ఇది వరలో తహసిల్దారు తాలూకాకు ఒక రాజుగా ఉండేవాడు

(Mr. Speaker in the Chair.)

ఇప్పుడు సమితిలో బి డి వో. అగ్రికల్చరు డిమాన్‌స్ట్రేటరు ఎక్స్‌టెన్షను ఆఫీసరుగాను వచ్చారు. ఇదివరలో అగ్రికల్చరు డిమాన్‌స్ట్రేటరు ఒకరాజుగా ఉండేవాడు. ఇంజనీరింగు డిపార్టుమెంటు వారు స్వేచ్ఛగా ఇష్టానుసారం పనిచేసుకునే వారు. హరిజన్ వెల్ఫేరు క్రింద ఏజెంట్లు ఇదివరలో పంపకాలు చేసుకునేవారు. పంచాయతీరాజ్

పరిపాలన పచ్చి వికేంద్రీకరణ పద్ధతి అమలు జరిగిన తరువాత అంతమంది ఇ. వోలు పంచాయతీ సమితి సభ్యులు ఎలిసి మీటింగ్సు పెట్టుకుని ప్రతి బట్టు అడుబాటులో తెలిపేటట్లు చెప్పి స్టాండింగ్ కమిటీలను ఏర్పాటుచేసి వాటిలో నిర్ణయాలు తీసుకుని అమలు చేయవలసిన పద్ధతి వచ్చింది ప్రతి విషయం ప్రజలకు తెలుపుచూ పని చేసుకుంటూ వస్తున్నారు. ఇందులో అక్రమం చేయడానికి వీలులేదు. ఇందులో ఏదైనా తేడా వస్తే ఆ పంచాయతీ ప్రెసిడెంటు మూడు నెలలకే పోతాడు. సమితులలో హరిజన సమస్యకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని చెప్పారు కోఆప్షను క్రింద ప్రతి సమితిలోను ఇద్దరు హరిజనులుంటారు. అలా పరిషత్తులో కూడా కోఆప్షను క్రింద హరిజనులుండాలని ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలోను కావలసిన చిన్నరోడ్లు, బావి, స్నానాలు ఇటువంటి చిన్న చిన్న పనులను సమితులు ఎక్కువగా చేస్తూవచ్చాయి. ఈ సమితులకు ఆదాయం లేదు. కొంత లోపం ఉండవచ్చును. దీనిని బాగుచేయడానికి క్రిందినుంచి పైవరకు అభ్యంతరం లేదు. సెక్రెటేరియట్ డిపార్టుమెంటును తీసుకోండి దానిని క్రిందనుంచి పైవరకు రెడ్డి, కరణం, బోర్డు మెంబరు ఈ విధంగా ఉంటుంది. అట్లాగే పోలీసు డిపార్టుమెంటులో కూడా క్రిందినుంచి పైవరకు ఉంది. పంచాయతీ రాజ్‌ను ఆ విధంగా ఆదరించే వాడులేడు. నేను సమితి ప్రెసిడెంటుగా ఉన్నప్పుడు మా కన్‌స్ట్రక్షన్ శాసనసభ్యుడు మాపై బాధ పడేవాడు ఎల్లెటు పోతే పనులు కావాలని ప్రజలు మా చుట్టూ ఉండే బాధగా ఉండేది కొంతమంది శాసనసభ్యులు కూడా చెబుతూంటారు ప్రజాస్వామ్యంలో ఇంత బలంగా మన రాష్ట్రంలో ఉంది అంటే పంచాయతీ రాజ్‌వల్లనే వచ్చిందని నా నమ్మకం. తానాడు పంచాయతీలను చాలా తక్కువ చూపుతో చూస్తున్నాము. రామ రాజ్యం, శ్రేయోరాజ్యం కావాలని మహాత్మాగాంధీ చెప్పారు. తానాడు కావలసింది పంచాయతీలకు అధికారాలు ఇచ్చి వాటిని ఏకోన్ముఖంగా నడిపితే ప్రజలలో ఎలాంటి లోటు ఉండదు. హరిజనులకు ఎన్ని పార్టీలు, అభిషయాన్ని, నాన్ అభిషయాన్ని ఎంతో మేలు చేయవచ్చును. ఎదో అసంతృప్తితో పంచాయతీలను విమర్శ చేయడం జరుగుతోంది. ఒక్క టీచరును ట్రాన్స్‌ఫరు చేస్తే బ్రహ్మాండంగా రిపోర్టు పోతుంది కాబట్టి విశాలంగా మూరచూపితో చూసి గ్రామ అభ్యుదయం ప్రజాస్వామ్య పద్ధతిలో కావాలంటే పంచాయత్‌రాజ్ చాలా అవసరమని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

Mr. Speaker :— ఒక విషయం. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం అనుసరించి ఈ డిమాండుపైన చర్చ యిప్పుడే కంప్లీటు చేయవలసినట్లుగా ఉంది. డిస్కషను గాని వోటింగుగాని అంతా కూడా పూర్తిచేయవలసి ఉన్నది. Otherwise we will be lagging again again one day behind

Sri Ch. Rajeswara Rao:— We are leaving for Pochampad by 3 o' clock.

Mr. Speaker :—The suggestion is to sit for another half-an-hour

Sri B Narasimha Reddy: No, Sir, we will have to be ready ఇప్పుడు మేము వెళ్లి భోజనం చేసి రెడీయారుగా ఉండాలి.

Mr. Speaker : The House is adjourned to 9 a.m. on Monday morning.

సోమవారం ఉదయం 9 గంటలకు తిరిగి సమావేశం అవుదాము.

The House then adjourned till Nine of the Clock on Monday, the 22nd September, 1969.

APPENDIX

Mr Speaker, Sir,

I rise to present the Budget Demand No. XXV under the Community Development Projects, National Extension Service and Local Development Works for the year 1969 70. The total demand under this head is Rs. 6,41,61,000

The details of the provisions under this demand are noted below :-

37. Community Development Projects, National Extension Service and Local Development Works	Budget Estimate 1969 70 Rs.
A. Community Development Projects (Plan)	
m. Grants-in-aid—Contributions etc. Grants-in-aid to Zilla Parishads and Panchayat Samithis .. .	1,41,08,000
(i) Community Development (Normal). Special Telangana Development Schemes ..	16,20,000
(ii) Incentives to Panchayati Raj Institutions . ..	12,15,000
B. National Extension Service (Non-Plan)	
P. Recurring Expenditure on Personnel retained on national Extension Service pattern ..	3,77,03 000
C. Local Development Works (Plan) (Well Construction Programme) (i) Grants-in-aid to Zilla Parishads	73,00,000
D. General-Training Schemes other Schemes : (i) Orientation and Study Centure, Rajendranagar (Non-Plan) .	1,50,000
(ii) Grants-in-aid to Panchayat Samithis (Non-Plan)	60,000
Applied Nutrition Programme (Plan) .	20,05,000
Total ..	6,41,61,000

While some of the programmes that are being implemented by the Panchayat Samithis and the Zilla Parishads are included in the present Demand, there are also other programmes, provisions for which have been included in other demands. However, in order to give a comprehensive picture of the more important activities being under-taken by the Panchayati Raj Institutions, I shall deal not only with the programmes included in this Demand, but with some of the more important programmes that have been included under other Demands.

The funds provided under Community Development Programme for developmental activities, will be released to the Panchayat Samithis as before on a per capita basis in inverse proportion to the level of development of each Samithi so that the Samithis which are less developed could get more funds as compared to the Samithis which are better off. The Panchayat Samithis are expected to utilise these grants on various developmental activities under the Community Development Programme such as Agricultute, Animal Husbandry Health and Rural Sanitation, Education, Social Education, Communications etc., according to the felt needs of the area.

Re-Organisation at State Level:

As the Hon'ble Members are aware the Administrative Reforms Committee had felt that the field problems could be better appreciated by an executive functionary than by the Secretariat and had recommended that the Panchayati Raj Department in the Secretariat should divest itself of all executive functions and confine its attention to purely Secretariat work and that there should be a Head of Department to look after the executive functions connected with the Department. Accordingly Government created a separate Head of Department under the Commissioner of Panchayati Raj by appointing one of the members of the Board of Revenue as Commissioner of Panchayati Raj and the Panchayati Raj Secretariat by creating the Planning and Panchayati Raj Department. Various financial, administrative and statutory powers have been delegated to the Commissioner of Panchayati Raj so as to enable him to function effectively.

As the Hon'ble Members are aware the audit and accounts system of the Panchayati Raj Institutions plays an important role in their functioning since the release of funds etc., is dependent upon proper maintenance and timely audit of accounts. With a view to ensuring this, Government have been taking various steps in the past few years. Accounts Officers have been appointed for each Zilla Parishad and extra staff was also sanctioned to clear the arrears in the audit of the accounts of the Panchayati Raj Institutions. A system of concurrent audit was also introduced in the year 1967 68. However, Government felt that it was necessary to review the entire audit and accounts system for the Panchayati Raj Institutions with a view to making it more efficient. They have therefore decided to appoint in the Office of the Commissioner of Panchayati Raj, a Chief Accounts Officer of the rank of a Deputy Accountant-General to go into these various matters and suggest ways and means of improving the existing system.

Group Executive Officers:

Hon'ble Members will remember that I had mentioned while moving the Demand last year that Government were considering the question of appointing Village Level Workers as Group Executive Officers.

The Gram Panchayats which are not notified have no Executive Officers at present and Sarpanches are expected to perfrom the duties of the executive authority. In experience it has been found that this places an undue burden on the Sarpanches. In order therefore to relieve the Sarpanches from the burden of routine administration, such as maintenance of accounts and collection of taxes and to

ensure sound and efficient administration at the village level, Government had been contemplating the appointment of Group Executive Officers to the smaller Gram Panhayats which have no Executive Officers at present by grouping two or more Gram Panchayats together. The financial position of these smaller Gram Panchayats is however not sound enough to meet the entire salary of the Group Executive Officer and therefore it was felt that the appointment of Group Executive Officer should not cast an undue financial burden on them. Government therefore reviewed the position with regard to the total number of Village Level Workers available and their existing work load and decided that by suitable adjustment the existing Village Level Workers in the Panchayat Samithis could be made to work as Group Executive Officers while continuing to perform their developmental functions Orders have been issued accordingly and the District Collectors have been requested to take steps to form suitable groups and appoint Village Level Workers as Executive Officers for these groups. Government are also considering giving suitable training for this propose to these Village Level Workers

APPLIED NUTRITION PROGRAMME :

The Applied Nutrition Programme is being implemented in 45 blocks. The Food and Agriculture Organisation and World Health Organisation provide expertise in the fields of Horticulture,Poultry and Fisheries while the UNICFF assists, by way of supplying equipment, the training Institutions and Panchayat Samithis participating in the Programme as will as two Seed Production Centres, two Regional Poultry Farms and the Fisheries Programme - Inland and Marine.

So far 4 Block Poultry units, 243 School gardens and 4,497 kitchen gardens hava been established. Under Marine Fisheries Development the UNICEF supplied 8 engines of sixty horse power and 8 boats were constructed with those engines. 5 of these are in operation at Kakinada and 3 at Visakhapatnam. 289 Mahila Mandals have been established in the 45 Applied Nutrition Programme Blocks and under their supervision a feeding programme for school children below 5 years of age and pregnant women is being organised.

The applied Nutrition Programme would be extended to 7 more Blocks during 1969 70.

TRAINING PROGRAMMES:

Orientation and Study Centre, Rajendranagar:—

The Orientation and Study Centre, Rajendranagar has been transferred by the Government of India to the control of the State Government with effect from 1st April, 1967. A sum of Rs. 1.50 lakhs per annum equal to the amount of non-plan *adhoc* assistance being provided by the Government of India, has been provided in the Budget for this training centre during the year 1969-70. This Centre has been transferred to the State Government for establishment of a composite training centre providing various training facilities to both officials and non-officials such as Presidents of Panchayat Samithis, District Officers, Block Development Officers and Extension Officers. It is proposed to gixe specialised training to the Accounts staff, Social Education Organi-sers (Assistant Public Relations Officers) and inspecting staff of Panchayats in this Centre. During the year 1968-69, 29 district heads, 8 Divisional Heads, 26 Block Development Officers, 98 Exten-

sion Officers, 27 Officers of Applied Nutrition Programme and All India Radio and 4 non-officials received training in this Centre

Gram Sevaks and Training Centres :—

As a result of the requirement of trained Village Level Workers and Gram Sevaks going down consequent on all the Blocks being fully staffed, the need for continuing the Training Centres has been reviewed. Of the seven Gram Sevaks Training Centres, the Centres at Nandyal and Gopannapalem were closed down with effect from 1-4-1969. The two Gram Sevikas Training Centres (Home Science Wings) attached to the Gram Sevaks Training Centres at Bapatla and Kalahasti were also closed down. The Gram Sevaks Training Centres at Rajendranagar, Bapatla, Samalkot and Kalahasti have been upgraded to impart higher training to select Village Level Workers.

A sum of Rs. 4.17 lakhs for pre-service training, Rs. 3.10 lakhs for Refresher Training and Rs. 2.40 lakhs for Higher Training have been provided during the year 1969-70

PRIMARY HEALTH CENTRES.

There are no proposals to open any new Primary Health Centres during 1969-70, since due to paucity of funds even the provision made for the existing Primary Health Centres has been proving inadequate in the past Government are aware of the difficulties that are being encountered by the Panchayat Samithis in running the Primary Health Centres and have constituted a Committee consisting of representatives of the Finance, Medical and Panchayati Raj Departments to go into the question of how best the necessary provision could be made so as to ensure that the existing Primary Health Centres function properly without throwing an undue burden on the general funds of the Panchayat Samithis.

MINOR IRRIGATION:

Threre are 53,817 Minor Irrigation Sources under the maintenance of Panchayati Raj Institutions with a total ayacut of 5,58,904 acres. The Panchayat Samithi is taken as a unit for implementing this programme All Minor Irrigation Sources in a Block are divided into 5 cycles and every year one cycle is taken up for repairs. As per this cycle system each Minor Irrigation Source will come up for repairs once in 5 years and roughly 10,700 Minor Irrigation Sources with an ayacut of 3.11 lakhs acres of land would be taken up for maintenance each year. According to this the provision required is estimated at Rs. 54.39 lakhs Last year a sum of Rs 40.80 lakhs alone could be provided due to paucity of funds. This year however, a provision of Rs. 54.39 lakhs has been made in the Budget.

Besides this a sum of Rs 25.00 lakhs has been provided in the Budget for 1969-70 for restoration of breached and obandoned Minor Irrigation Sources.

COMMUNICATIONS :

Under communications the following provisions are available to Zilla Parishad and Panchayat Samithis for the year 1969-70.

(*Rs. in lakhs*)

Non-Plan Schemes :

(1)	Maintenance grant	..	151.00
(2)	Improvement of roads leading to Sugar Cane areas	..	47.287

Plan Schemes:

Spill-over road works.	..	..	10.00

Besides the above, for the Zilla Parishads and Panchayat Samithis in the Telangana area, a sum of Rs. 13 ?.46 lakhs has been provided from the funds available for special Development Schemes in Telangana.

RURAL WATER SUPPLY AND PIPED WATER SUPPLY SCHEMES :

(*i*) *Rural Water Supply Schemes* —

As Hon'ble Members are aware, by the end of Third Five Year Plan, 12,000 Villages and hamlets were provided with drinking water facilities at a cost of Rs 485.89 lakhs. During 1966-67 and 1967-68 an amount of Rs 192.93 lakhs was made available for these schemes and 3,950 villages and hamlets were provided with drinking water wells. During the year 1968 69 an amount of Rs. 52 408 lakhs was released for the schemes and drinking water facilities were provided in 2,600 villages and hamlets.

In view of the importance of the programme the provision for it has been increased in 1969-70 to Rs. 90.065 lakhs. With this amount, it is estimated that well works can be provided for 3,500 villages and hamlets.

(*ii*) *Piped Water Supply Schemes* :—

During the Third Five Year Plan the Government approved proposals for the investigation and preparation of detailed estimates for 969 schemes at an approximate cost of Rs. 10.0 ? crores. However, due to limitation of funds, 284 schemes alone were taken up prior to 1968-69. During 1968-69, 4 new works were taken up, thus bringing the total number under execution to 238 Out of these, 95 schemes were completed by the end of 1967-68 and 65 during 1968-69 leaving a balance of 78 spill over works, out of which it is proposed to complete 50 during 1969-70. Besides this, it is also proposed to take up 14 new schemes during 1969-70. There is a budget provision of Rs. 50.00 lakhs during the current year as against a provision of Rs. 35 00 lakhs in 1968 69.

(*iii*) *Water Supply Schemes in the former Town Committee areas of Telangana* :—

The Government approved 58 schemes at an estimated cost of Rs. 545.00 lakhs for investigation and execution of Piped Water Supply Schemes in the former Town Committees of Telangana area. Of these, 28 schemes were taken up for execution during the Third Plan Period and 4 schemes were completed by 1967-68. During 1968 69, 9 more schemes were commissioned. 5 more Schemes have been commissioned during 1969 70 bringing the total number of schemes commissioned so far to 18 out of the 28 Schemes During 1969-70 a provision of Rs. 51 34 lakhs has been made and it is expected that another 4 water supply schemes can be commissioned during the current year. Besides this this 13 new water supply schemes have been permitted to be taken up for execution besides investigation of 17 new schemes during the current year.

SPECIAL WORKS PROGRAMMES FOR UTILISATION OF RURAL MAN-POWER:

The Rural Man Power Programme which was hitherto a Centrally Sponsored Scheme is treated as a State Plan Scheme from

1969-70. Since the year 1967 no fresh works have been taken up and only the spill over works are being completed with the funds released by the Government. However, even for completion of the spill over works an amount of Rs. 162 15 lakhs will be required. Now that the scheme is to be included in the State Plan it would be difficult to find resources of this order. It was therefore represented to the Government of India that they may give additional assistance atleast to meet the commitments already entered into The Government of India have been kind enough to give assistance for clearing pending bills in respect of works already completed but not for the full commitments. It is proposed to represent the matter again to Government of India. Meanwhile it will be necessary to examine how best the spill over works can be atleast brought to a safe stage.

INCENTIVE GRANTS FOR MOBILISATION OF ADDITIONAL RESOURCES.

The finances of the Panchayati Raj Institutions have suffered some curtailment in the past few years, as a result of an unfortunate coincidence of several adverse circumstances. Firstly with the Community Development Blocks passing from one stage to another the grants available to the Samithis on a schematic basis got reduced. During the same period the grants available to the various Panchayati Raj Institutions for the implementation of different Plan Schemes also got reduced because of the reduction in the Plan outlays due to the stringent financial position of the State itself In some cases the own resources of these bodies also went down due to adverse seasonal conditions. All these circumstances put together have resulted in the resources position of these bodies being very stringent and consequently in their developmental activities having suffered. Government are, however, anxious to see that the resources of these bodies are augmented so that the tempo of their developmental activities might once again be raised. It is necessary to augment the resources of these bodies not merely by an increase in the various grants available to them for raising their own resources, since ultimately the strength and effectiveness of a democratic institution will lie only in the extent to which it can be financially viable Government are therefore actively considering as to what measures would be necessary to augment the resources of these bodies.

This matter was also considered at the All India Conference of Chief Ministers and State Ministers of Community Development and Panchayati Raj that was held in Madras in June, 1968 and one of the decisions taken there was that incentives should be provided for Panchayati Raj Institution for raising more resources of their own. In our State we already have a scheme for matching grants for Gram Panchayats which achieve good collection of taxes and a provision of Rs. 20.00 lakhs has been made in the current year for this It is however felt that it will be necessary to offer an incentive not merely for the collection of existing taxes but for any effort made for mobilising additional taxes. A provision of Rs. 15 lakhs has therefore been made in the current year's budget for a new scheme for providing incentives to Panchayati Raj Institutions for mobilising additional tax resources. The Scheme will be implemented as soon as the details are worked out.

సభాపతి మహాశయా :

1969-70 సంవత్సరానికి సంబంధించి సమూహాభివృద్ధి పథకాలు, జాతీయ విస్తరణ సేవ, స్థానికాభివృద్ధి కార్యక్రమాల క్రింద నెం. XXV బడ్జెటు డిమాండును ప్రతిపాదిస్తున్నాను. ఈ పద్దు క్రింద చూపిన మొత్తం డిమాండు రూ. 6,14,61,000.

ఈ డిమాండు క్రింద జరిగిన కేటాయింపుల వివరాలు ఈ దిగువ చూపబడినాయి :

37. సమూహాభివృద్ధి పథకాలు, జాతీయ విస్తరణ సేవ, స్థానికాభివృద్ధి కార్యక్రమాలు	1969-70 బడ్జెటు అంచనా రూ.
ఎ. సమూహాభివృద్ధి పథకాలు (ప్రణాళిక)	
ఎం. సహాయక గ్రాంట్లు-విరాళాలు మొదలైనవి. జిల్లాపరిషత్తులు, పంచాయతి సమితులకు సహాయక గ్రాంట్లు	1,41,08,000
(i) సమూహాభివృద్ధి (సాధారణ) ప్రత్యేకంగా తెలంగాణా అభివృద్ధి పథకాలు ..	16,20,000
(ii) పంచాయతీరాజ్ సంస్థలకు ప్రోత్సాహకాలు....	12,15,000
బి. జాతీయ విస్తరణ సేవ (ప్రణాళికేతరం)	
పి. జాతీయ విస్తరణ సేవ పద్ధతిపై వుంచిన సిబ్బంది కయ్యే ఆవృత్త వ్యయం. ..	3,77,08,000
సి. స్థానికాభివృద్ధి కార్యక్రమాలు (ప్రణాళిక) (బావుల నిర్మాణ కార్యక్రమము)	
(i) జిల్లా పరిషత్తులకు సహాయక గ్రాంట్లు	73,00,000
డి. సాధారణ-శిక్షణ పథకాలు, ఇతర పథకాలు	
(i) నూతన విధాన బోధన, అధ్యయన కేంద్రం, రాజేంద్రనగరు. (ప్రణాళికేతరం) ..	1,50,000
(ii) పంచాయతి సమితులకు సహాయక గ్రాంట్లు (ప్రణాళిక తరం) ...	60,000
ఉపయుక్త బలవర్ధ కాహార కార్యక్రమం (ప్రణాళిక)	20,05,000
మొత్తం	6,41,61,000

పంచాయతి సమితులు, జిల్లా పరిషత్తులు అమలు జరుపుతున్న కొన్ని కార్యక్రమాలు ప్రస్తుత డిమాండులో చేర్చబడగా ఇతర డిమాండ్లలో కేటాయింపులు చేర్చబడిన ఇతర కార్యక్రమాలు కూడా వున్నాయి. పంచాయతీరాజ్ సంస్థలు నిర్వహిస్తున్న ముఖ్యమైన కార్యకలాపాలను గురించి సమగ్రంగా తెలియజేయుటకొరకు గాను ఈ డిమాండులో చేర్చిన కార్యక్రమాలను గురించి మాత్రమే కాకుండా ఇతర డిమాండ్ల క్రింద చేర్చిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలను గురించి కూడా తెలియజేస్తాను.

అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం, సమగ్రాభివృద్ధి కార్యక్రమం క్రింద కేటాయించిన నిధులను ఇదివరకు మాదిరిగానే ఆయా సంబంధిత అభివృద్ధి స్థాయిల విలోమ నిష్పత్తిలో తలసరి ప్రాతిపదికపై విడుదల చేయడం జరుగుతుంది. ఈ పద్ధతివల్ల తక్కువ అభివృద్ధి చెందిన సమితులకు ఎక్కువ అభివృద్ధి చెందిన సమితుల కంటె అధికంగా నిధులు సమకూరుతాయి. పంచాయతి సమితులు తమ తమ ప్రాంతాల అవసరాలకు అనుగుణంగా ఈ గ్రాంట్లను సమగ్రాభివృద్ధి కార్యక్రమాల క్రింద వ్యవసాయం, పశు సంపర్ధన, ఆరోగ్యం, గ్రామీణ పారిశుద్ధ్యం, విద్య, సాంఘిక విద్య, రాకపోకల సౌకర్యాలు మొదలైన వివిధ అభివృద్ధి కార్యకలాపాలకు వినియోగపరుస్తాయి.

రాష్ట్ర స్థాయిలో పునర్వ్యవస్థీకరణ

సచివాలయం కంటె కార్యనిర్వాహక అధికారిస్థాయి క్షేత్ర సమస్యలను బాగా అవగాహన చేసుకోగలుగుతుందని పరిపాలనా సంస్కరణల సంఘం అభిప్రాయపడింది. సచివాలయంలోని పంచాయతీరాజ్ శాఖ, దాని కార్యనిర్వాహక విధులన్నింటిని వదులుకొని కేవలం సచివాలయానికి సంబంధించిన పనిని మాత్రమే చేయాలని, ఈ శాఖకు సంబంధించిన కార్యనిర్వాహక విధులను నిర్వహించేందుకు శాఖాధిపతి ఒకరు ఉండాలని ఆ సంఘం సిఫారసు చేసిన సంగతి గౌరవ సభ్యులకు తెలిసిందే. తదనుసారంగా ప్రభుత్వం పంచాయతీరాజ్ కమిషనరు అధిపత్యం క్రింద ఒక ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది, రెవిన్యూ బోర్డు సభ్యులలో ఒకరిని పంచాయతీరాజ్ కమిషనరుగా నియమించింది. ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖను ఏర్పాటు చేయడం ద్వారా సచివాలయంలోని పంచాయతీరాజ్ శాఖను సచివాలయంలోని ప్రణాళిక శాఖతో కలిపివేయడం జరిగింది. పంచాయతీరాజ్ కమిషనరు సమర్థవంతంగా పని చేయడానికి వీలుగా ఆయనకు వివిధ ఆర్థిక, పరిపాలనాత్మక, చట్టబద్ధమైన అధికారాలు అప్పగించబడ్డాయి.

లెక్కలను సక్రమంగా నిర్వహించడం, వాటిని సకాలంలో ఆడిటుచేయడంపై నిధులు మొదలైనవాటి విడుదల ఆధారపడి వున్నందున పంచాయతీరాజ్ సంస్థల లెక్కలు, ఆడిటు విషయాలు ఎంతో ముఖ్యమైనవని గౌరవ సభ్యులకు తెలిసినదే. లెక్కలు ఆడిటులను సక్రమంగా నిర్వహించడానికి గాను ప్రభుత్వం గత కొద్ది సంవత్సరాలుగా వివిధ చర్యలను తీసుకొంటున్నది. ప్రతి జిల్లా పరిషత్తులోను అకౌంట్ల అధికారిని నియమించడం జరిగింది. పంచాయతీరాజ్ సంస్థల అకౌంట్ల విషయంలో మిగిలిపోయిన ఆడిటు భారం తగ్గించేందుకుగాను అదనపు సిబ్బందిని మంజూరుచేయడంకూడా జరిగింది. 1967-68 లో, ఏకకాలిక

మైన ఆడిటు జరిగే పద్ధతి ప్రవేశపెట్టబడింది. అయితే పంచాయతీరాజ్ సంస్థల ఆడిటు, లెక్కల పద్ధతిని ఇంకా సమర్థవంతం చేయాలనే ఉద్దేశంతో ఆ పద్ధతిని పూర్తిగా సమీక్షించటం అవసరమని ప్రభుత్వం భావించింది. అందువల్ల వివిధ విషయాలను పరిశీలించి ప్రస్తుతమున్న పద్ధతిని మెరుగుపరచేందుకు తగు మార్గాలను సూచించే నిమిత్తం డెప్యూటీ అకౌంటెంటు జనరలు హోదాలో ఒక చీఫ్ అకౌంట్సు అధికారిని పంచాయతీరాజ్ కమీషనరు కార్యాలయంలో నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఉమ్మడి కార్యనిర్వాహక అధికారులు

గ్రామ సేవకులను ఉమ్మడి కార్యనిర్వాహక అధికార్లుగా నియమించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, గత సంవత్సరం డిమాండును ప్రతిపాదిస్తూ నేను తెలియ జేసిన సంగతి గౌరవ సభ్యులకు విదితమే.

ప్రకటితం కాని గ్రామ పంచాయతీలకు ప్రస్తుతం కార్యనిర్వాహక అధికారులు లేరు. కార్యనిర్వాహక అధికారి విధులను సర్పంచులు నిర్వహించవలసి వున్నది దీనివల్ల సర్పంచులకు ఎక్కువ శ్రమ కలుగుతున్నట్లు అనుభవంమీద తెలియవచ్చింది. అకౌంట్ల నిర్వహణ, పన్నుల వసూలువంటి మామూలు పరిపాలనా బాధ్యతలనుండి సర్పంచులను విముక్తులను చేసి గ్రామస్థాయిలో సక్రమమూ, సమర్థవంతమూ అయిన పరిపాలనను కొనసాగించేందుకు వీలుగా కార్యనిర్వాహక అధికారులులేని చిన్న గ్రామ పంచాయతీలకు, రెండు లేక అంతకు ఎక్కువ గ్రామపంచాయతీలను సముదాయంగా చేర్చి ఉమ్మడి కార్యనిర్వాహకఅధికారులను నియమించడానికి ప్రభుత్వం తలపోస్తున్నది. అయితే ఈ చిన్న గ్రామపంచాయతీల ఆర్థిక పరిస్థితి మెరుగుగా లేనందువల్ల ఉమ్మడి కార్యనిర్వాహక అధికారి పూర్తి వేతనాన్ని భరించే స్థితిలో లేవు. అందువల్ల, ఉమ్మడి కార్యనిర్వాహక అధికారిని నియమించడంవల్ల వాటిపై ఎక్కువ భారం పడ కూడదని భావించబడింది. ఇప్పుడున్న గ్రామసేవకుల సంఖ్య, వారి పనిభారం గురించి ప్రభుత్వం సమీక్షించి, ప్రస్తుతమున్న గ్రామసేవకులు, తాము నిర్వర్తించ వలసివున్న అభివృద్ధి కార్యకలాపాలకుతోడు తగు సర్దుబాట్లతో ఉమ్మడి కార్యనిర్వాహక అధికారులుగా వారినే నియమించవచ్చునని నిర్ణయించింది. తదనుసారంగా ఉత్తర్వులు జారీచేయబడ్డాయి, తగిన సముదాయాలను ఏర్పాటు చేసి, ఆయా సముదాయాలకు గ్రామసేవకులను, కార్యనిర్వాహక అధికారులుగా నియమించడానికి చర్యలు తీసుకొన వలసిందని జిల్లాకలెక్టర్లను కోరడం జరిగింది. ఈ కార్యం నిమిత్తం గ్రామసేవకులకు తగిన శిక్షణ నివ్వడం గురించికూడ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఉపయుక్త బలవర్ధక ఆహార కార్యక్రమం

బలవర్ధక ఆహార కార్యక్రమం మన రాష్ట్రంలో 45 బ్లాకులలో అమలు జరుగు తున్నది. ఆహార, వ్యవసాయ సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, తోటల పెంపకం, కోళ్ళ పరిశ్రమ, మత్స్య పరిశ్రమలకు సంబంధించి నిపుణుల తోడ్పాటును అంద జేస్తున్నాయి. యునిసెఫ్, సామగ్రిని సరఫరా చేయడంద్వారా శిక్షణ సంస్థలకు, ఈ కార్యక్రమంలో పాల్గొనే పంచాయతీ సమితులకు సహాయం అందజేస్తున్నది.

అంతేకాకుండా 2 విత్తనాల ఉత్పత్తి కేంద్రాలు, 2 ప్రాంతీయ కోళ్ళ పెంపకం క్షేత్రాలు, దేశాంతర్గత జలాలలోను సముద్రజలాలలోను మత్స్యపరిశ్రమ విషయంలో కూడ సహాయం చేస్తున్నది.

ఇంతవరకు 41 బ్లాకు కోళ్ళ యూనిట్లు, 246 పారశాలల తోటలు, 4,407 పెరటి తోటలు ఏర్పాటుచేయడం జరిగింది. సముద్ర జలాలలో మత్స్యపరిశ్రమాభివృద్ధి కార్యక్రమంక్రింద యూనిసెఫ్‌వారు 60 హార్సు పవర్ గల 8 ఇంజన్లను అందజేశారు. ఈ ఇంజన్లతో 8 పడవలను నిర్మించడం జరిగింది. వీటిలో 5 పడవలు కాకినాడలోను, 3 పడవలు విశాఖపట్నంలోను ఉపయోగించబడుతున్నాయి. 45 ఉపయుక్త బలవర్ధక ఆహార కార్యక్రమ బ్లాకులలో 239 మహిళా మండలులు స్థాపించబడ్డాయి. వాటి పర్యవేక్షణక్రింద 5 సంవత్సరాలలోపు వయస్సుగల పారశాలకు వెళ్ళే పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు భోజనంపెట్టే కార్యక్రమం ఏర్పాటుచేయబడుతున్నది.

1969-70 లో ఈ ఉపయుక్త బలవర్ధక ఆహార కార్యక్రమం ఇంకా 7 బ్లాకులకు విస్తరింపజేయబడుతుంది.

శిక్షణ కార్యక్రమాలు

నూతన విధాన బోధన, అధ్యయన కేంద్రం, రాజేంద్రనగరు :

భారతప్రభుత్వం రాజేంద్రనగరులోని నూతన విధాన బోధన, అధ్యయన కేంద్రాన్ని 1-4-1967 నుండి రాష్ట్రప్రభుత్వ నియంత్రణకు బదిలీచేసింది. ఇందు కోసం ప్రణాళికేతర తాత్కాలిక సహాయ మొత్తానికి సమానమైన రూ. 1.50 లక్షల మొత్తం సాలుసరిగా కేటాయించబడింది. ఈ మొత్తాన్ని 1969-70 సంవత్సరం బడ్జెటులో ఈ శిక్షణాకేంద్రం నిమిత్తం కేటాయించడం జరిగింది. పంచాయతీ సమితి అధ్యక్షులు, జిల్లా అధికారులు, బ్లాకు అభివృద్ధి అధికారులు, విస్తరణ అధికారులు ముస్సగు అధికారులకూ, అనధికారులకుకూడ వివిధ శిక్షణ సదుపాయాలు కల్పిస్తూ, ఉమ్మడి శిక్షణ కేంద్రం స్థాపన నిమిత్తం ఈ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీచేయడం జరిగింది. ఈ కేంద్రంలో అక్కొంట్ల సిబ్బందికి, సాంఘికవిద్యా కార్యకర్తలకూ (సహాయ ప్రజాసంబంధాల అధికారులు), పంచాయతీల తనిఖీ సిబ్బందికి నిపుణులచే శిక్షణ ఈయాలని సంకల్పించబడింది. 1968-69 సంవత్సరంలో ఈ కేంద్రంలో 29 మంది జిల్లా అధిపతులు, ముగ్గురు డివిజనల్ అధిపతులు, 26 మంది బ్లాకు అభివృద్ధి అధికారులు, 93 మంది విస్తరణ అధికారులు, 27 మంది ఉపయుక్త బలవర్ధకాహార కార్యక్రమం, ఆకాశవాణి—టీవీకి చెందిన అధికారులు, నలుగురు అనధికారులు శిక్షణ పొందారు.

గ్రామసేవకుల శిక్షణ కేంద్రాలు :

అన్ని బ్లాకులలోను పూర్తిగా సిబ్బంది పుండడంవల్ల శిక్షణ పొందిన గ్రామ స్థాయీ కార్యకర్తల, గ్రామసేవికల అవసరం తగ్గిపోతూవున్న ఫలితంగా శిక్షణ కేంద్రాలను కొనసాగించే అవసరం గురించి సమీక్ష చేయడం జరిగింది. 7 గ్రామ సేవకుల శిక్షణ కేంద్రాలలోను సంధ్యాల, గోపన్నపాలెంలోని కేంద్రాలను 1-4-1969 నుండి మూసివేయడం జరిగింది. బాపట్ల, కాళహస్తిలలోని గ్రామ సేవకుల శిక్షణ

కేంద్రాలకు అనుబంధంగావున్న రెండు గ్రామ సేవికల శిక్షణ కేంద్రాలు (గృహ విజ్ఞానశాస్త్ర విభాగాలు) కూడ మూసివేయబడ్డాయి ఎంపిక చేసిన గ్రామస్థాయి కార్యకర్తలకు శిక్షణగరపే నిమిత్తం రాజేంద్రనగరు, బాపట్ల, సామర్లకోట, కాళహస్తిలలోని గ్రామ సేవకుల శిక్షణ కేంద్రాలు పైశ్రేణికి పెంచబడ్డాయి.

1969-70 సంవత్సరంలో రూ. 14.17 లక్షల మొత్తం ఉద్యోగ పూర్వ శిక్షణకు, రూ. 3.00 లక్షలు పునశ్చరణ శిక్షణకు, రూ. 2.40 లక్షలు ఉన్నత శిక్షణకు కేటాయించబడింది.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

నిధుల కొరత కారణంగా, 1969-70 లో క్రొత్తగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తెరిచే ప్రతిపాదనలేదు. ప్రస్తుతం పనిచేస్తున్న కేంద్రాలకు చేసిన కేటాయింపు సహితం చాలకుండా వున్నట్లు లోగడ నిరూపితమైంది. ఈ కేంద్రాలను నడపడంలో పంచాయతీ సమితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గురించి ప్రభుత్వానికి తెలుసును. ప్రస్తుతం పనిచేస్తున్న కేంద్రాలకు ఎంతసొమ్ము సమకూర్చితే పంచాయతీ సమితుల సాధారణ నిధులపై ఆధారపడకుండా ఈ కేంద్రాలు సక్రమంగా పనిచేయగలవో ఆన్నవిషయాన్ని పరిశీలించే నిమిత్తం ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పాటుచేసింది. ఆ సంఘంలో ఆర్థిక, వైద్య, పంచాయితీరాజ్ శాఖల ప్రతినిధులు ఉన్నారు.

చిన్నతరహా నీటిపారుదల

పంచాయతీరాజ్ సంస్థలు 53,817 చిన్నతరహా సేద్యపునీటి వనర్లను నిర్వహిస్తున్నాయి. వాటి క్రింద మొత్తం 15,53,904 ఎకరాల ఆయకట్టు ఉన్నది. ఈ కార్యక్రమాన్ని అమలు పరచడం కోసం పంచాయతీ సమితిని ఒక యూనిటుగా తీసుకోవడం జరిగింది బ్లాకులోవున్న అన్ని చిన్నతరహా సేద్యపునీటి వనర్లు ఐదు భాగాలుగా విభజింపబడ్డాయి. ఏటా ఒక భాగం మరమ్మతు చేయబడుతుంది. ఈ విధానం ప్రకారం, ఒక్కొక్కవనరు ఐదేళ్ళ కొకసారి మరమ్మతుకు వస్తుంది. ఏటా ఉజ్జాయింపుగా 10,700 వనర్లు నిర్వహణకై చేపట్టబడతాయి. వీటిక్రింద 3.11 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటుంది. దీని ప్రకారం రూ. 54.40 లక్షల కేటాయింపు అవసరమై వుంటుందని అంచనా. నిరుడు నిధుల కొరత కారణంగా రూ. 40 80 లక్షల మొత్తం మాత్రమే సమకూర్చడానికి వీలైంది. అయితే ఈ యేడు బడ్జెటులో రూ. 54.39 లక్షలు సమకూర్చబడింది.

ఇంతేకాకుండా, గండ్లుపడిన, వాడుకలేకుండా వదలి వేసిన వనర్లను పునరుద్ధరింప జేయడం కోసం 1969-70 బడ్జెటులో రూ. 25.00 లక్షలు కేటాయించబడింది.

రాకపోకలు

రాకపోకల క్రింద 1969-70 సంవత్సరానికి జిల్లా పరిషత్తులకు, పంచాయతీ సమితులకు లభ్యం చేయబడిన కేటాయింపులు ఈ క్రింది తెలుపబడ్డాయి :

ప్రణాళికేతర పథకాలు :

1) నిర్వహణ గ్రాంటు ...	రూ.	151.00	లక్షలు.
2) చెరకు వేసిన ప్రాంతాలకు వెళ్లే రోడ్లను మెరుగుపరచడం.	రూ.	472.87	లక్షలు.

ప్రణాళికా పథకాలు :

మిగిలిపోయిన కోడ్డు పనులు	రూ.	10.00	లక్షలు.

అంతేకాక, తెలంగాణా ప్రాంతమంచలి జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల కోసం తెలంగాణాలో ప్రత్యేక అభివృద్ధి పథకాలకై సమకూర్చిన నిధులలో నుంగి రూ. 132 46 లక్షలు కేటాయించబడింది.

గ్రామీణ నీటి సరఫరా, పైపు నీటి సరఫరా పథకాలు

(i) గ్రామీణ నీటి సరఫరా పథకాలు :—మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయిన నాటికి 12,000 గ్రామాలకు, శివార్లకు మంచినీటి సరఫరా లభ్యం చేయబడిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. ఇందుకుగాను రూ. 485.89 లక్షలు ఖర్చయింది. 1966-67, 1967-68 సంవత్సరాలలో ఈ పథకాల కోసం రూ. 192.93 లక్షలు లభ్యం చేయబడింది. 3,950 గ్రామాలకు, శివార్లకు మంచినీటి బావులు ఏర్పాటు చేయబడ్డాయి. 1968-69 లో ఈ పథకంకోసం రూ. 52.108 లక్షల మొత్తం విడుదల చేయబడింది 2000 గ్రామాలకు శివార్లకు మంచినీటి సదుపాయం ఏర్పడింది.

ఈ కార్యక్రమానికిగల ప్రాముఖ్యాన్ని దృష్టియందుంచుకొని, 1969-70 లో కేటాయింపు రూ. 90 065 లక్షలకు పెంచబడింది. ఈ సొమ్ముతో, 3,500 గ్రామాలు, శివార్లకు మంచినీటి బావులు ఏర్పాటుచేయవచ్చునని ఆలోచన చేయబడింది.

(ii) పైపు నీటి సరఫరా పథకాలు :—మూడవ పంచవర్ష ప్రణాళికలో సుమారు రూ. 10.00 కోట్లు ఖర్చయ్యే 969 పథకాలను పరిశీలన జరిపి వాటికి సవివరమైన అంచనాలు తయారుచేయడానికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించింది అయితే, నిధులు పరిమితంగా ఉండటంచేత, 1968-69కి పూర్వం 234 పథకాలు చేపట్టబడ్డాయి. 1968-69లో 4 క్రొత్త పథకాలు చేపట్టబడ్డాయి. దీనితో అమలులోవున్న పథకాల మొత్తం సంఖ్య 238 అయింది. వీటిలో 95 పథకాలు 1967-68 అంతంనాటికి పూర్తి కాగా, 1968-69 లో 65 పథకాలు పూర్తయినాయి. మిగతా 78 పథకాలు అసంపూర్తిగా ఉన్నాయి. వీటిలో 50 పథకాలను 1969-70లో పూర్తిచేయాలని సంకల్పం, అంతేకాక, 1969-70లో 14 క్రొత్త పథకాలను కూడా చేపట్టాలని తలపెట్టబడింది. 1968-69 లో రూ. 35.00 లక్షలు సమకూర్చబడగా ఈ సంవత్సరంలో రూ. 50 00 లక్షలు సమకూర్చబడింది.

(iii) తెలంగాణాలోని పూర్వపు పట్టణ కమిటీలలో నీటి సరఫరా పథకాలు తెలంగాణా ప్రాంతంలోని పూర్వపు పట్టణ కమిటీలలో పైపు నీటి సరఫరా పథకాలను

గురించి పరిశీలన జరిపి, అమలుపరచడంకోసం ప్రభుత్వం 58 పథకాలను ఆమోదించింది. ఇందుకుగాను రూ. 546 30 లక్షలు ఖర్చవుతుందని అంచనా. వీటిలో 28 పథకాలు మూడవప్రణాళికా కాలంలో అమలునిమిత్తం చేపట్టబడ్డాయి. 1967-68 నాటికి 4 పథకాలు పూర్తయినాయి. 1968-69లో మరో 9 పథకాలు పని ప్రారంభించాయి. 1969-70లో మరో 6 పథకాలు పని ప్రారంభించడంతో, 28 పథకాలకుగాను, ఇప్పటివరకు పని ప్రారంభించిన మొత్తం పథకాల సంఖ్య 18 అయింది. 1969-70లో రూ. 51 31 లక్షలు కేటాయించబడింది. ప్రస్తుత సంవత్సరంలో మరో 4 నీటి సరఫరా పథకాలు పని ప్రారంభించగలవని ఆశించబడింది ప్రస్తుత సంవత్సరకాలంలో 17 క్రొత్త పథకాలను గురించి పరిశీలన జరపడానికి, 13 క్రొత్త నీటి సరఫరా పథకాలను అమలుపరచడానికి అనుమతించబడింది

గ్రామీణ అంగబలాన్ని వినియోగించుకోవడానికి ప్రత్యేక పనుల కార్యక్రమం

గ్రామీణ అంగబల కార్యక్రమం ఇంతవరకు కేంద్రప్రతిపాదిత పథకంగా వుండేది. 1969-70 నుండి ఇది రాష్ట్రప్రణాళిక పథకంగా పరిగణించబడుతున్నది. 1967 నుండి ఎట్టి క్రొత్త పథకాలు చేపట్టడం జరగలేదు. ప్రభుత్వం విడుదలచేసిన నిధులతో మిగిలిపోయిన పథకాలు మాత్రమే పూర్తిచేయబడుతున్నాయి మిగిలిపోయిన పథకాలను పూర్తిచేయడానికే రు 162.45 లక్షల మొత్తం అవసరమైవుంది రాష్ట్ర ప్రణాళికలో ఇప్పుడు ఈ పథకాన్ని చేర్చవలసివున్నందున ఈ మొత్తం మేరకు వనరులను ఏర్పాటుచేసుకోవడం కష్టతరం కాగలదు. అందువల్ల ఇప్పటికే ప్రారంభించిన పథకాలకైనా అదనపు సహాయాన్ని ఇవ్వవలసిందిగా భారత ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. చేపట్టిన పథకాలకు పూర్తిగాకాక ఇప్పటికే పూర్తిఅయి బిల్లులు పెండింగులోవున్న పథకాలకు మాత్రం భారత ప్రభుత్వం సహాయాన్ని అందజేసింది. ఈ విషయమై తిరిగి భారత ప్రభుత్వాన్ని కోరడానికి సంకల్పించబడింది. ఈలోగా మిగిలిపోయిన పథకాలను భద్రమైన దశకు తీసుకువచ్చే తీరు గురించి పరిశీలించడం అవసరం.

అదనపు వనర్లను సమీకరించుకోవడానికి ప్రోత్సాహక గ్రాంట్లు

పెక్కు ప్రతికూల పరిస్థితులు ఏర్పడినందువల్ల గత కొద్ది సంవత్సరాలుగా పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక పరిస్థితి కొంత కుంటుపడింది. సమాజికాభివృద్ధి బ్లాకులు ఒక దశను దాటి మరొక దశను చేరుకోవడంతో పథకాల ప్రాదిపదికపై సమితులకు లభ్యమయ్యే గ్రాంట్లు తగ్గిపోయాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉండడంచేత ప్రణాళికా వినియోగాలు తగ్గించబడ్డాయి. అందుచేత వివిధ ప్రణాళికా పథకాలను అమలు పరచడానికిగాను ఆయా పంచాయతీరాజ్ సంస్థలకు లభ్యమయ్యే గ్రాంట్లుకూడా ఆ కాలంలో తగ్గిపోయాయి ఋతుపరిస్థితులు ప్రతికూలంగా ఉండడం చేత కొన్ని సందర్భాలలో ఈ సంస్థల స్వంత వనరులుకూడ తగ్గిపోయాయి. ఈ పరిస్థితులన్నింటి దృష్ట్యా ఈ పంచాయతీరాజ్ సంస్థల వనర్ల స్థితికి క్లిష్టంగా పరిణమించింది.

దీని ఫలితంగా అభివృద్ధి కార్యకలాపాలు కుంటు .డ్డాయి. ఏమైనప్పటికి వాటి అభివృద్ధి కార్యకలాపాలను యథాస్థితికి తేవడానికి ఈ స స్థ వనరులను ఇనుమడింపజేయాలని ప్రభుత్వం ఆస క్తితో వున్నది. ఆర్థిక పరిస్థితి బాగావున్నప్పుడు మాత్రమే ఏదేని ప్రజాస్వామిక వ్యవస్థ బలిష్టంగాను, సమర్థవంతంగాను ఎనిచేయగలదు కావున ఈ సంస్థలకు లభ్యమయ్యే గ్రాంట్లను పెంచ ం మాత్రమేకాక, అవి తమ స్వంత వన రులను పెంపొందించుకోడానికి లభ్యమయ్యే అవకాశాలను వి స్తరింపచేయడం ద్వారా వీటి ఎనరులను మెరుగుపర్చాల్సిన అవసరం వున్నది. అందువల్ల ఈ సంస్థల వన రులను మెరుగుపర్చటానికి అవసరమైన చర్యలను గురించి ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నది.

1968 జూన్‌లో మద్రాసులో జరిగిన ముఖ్యమంత్రుల, రాష్ట్ర సామాజిక అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల మంత్రుల సమావేశంలో ఈ విషయం పరిశీలించ బడింది. పంచాయతీరాజ్ సంస్థలు తమ స్వ త వనరులను పెంపుచేసుకోవడానికిగాను వాటికి ప్రోత్సాహకాలను ఇవ్వాలని నిర్ణయించబడింది. పన్నులను ఉత్తమంగా వసూలు చేసే గ్రామపంచాయతీలకు ఇన్సెంటివ్ గ్రాంట్లనుఇచ్చే భుం ఇప్పటికే మహారాష్ట్రలో అమలుజరుగుతున్నది. ఇందుకుగాను ప్రస్తుత సంవత్సరంలో రూ 20.00 లక్షల కేటా యింపు చేయబడింది ప్రస్తుతపు పన్నుల వసూలుకు మాత్రమేకాకుండ అవసరపు పన్నులను సమీకరించుకొనడానికి సంబంధించి లీకుతనే ఏదేని చర్యకుకూడ ప్రోత్సాహ కాలను ఇవ్వడం అవసరమని భావించబడింది అవసరపు పన్ను వనరులను సమీక రించుకొనడానికిగాను పంచాయతీరాజ్ సంస్థలకు ప్రోత్సాహకాలను ఇవ్వడానికి క్రొత్త పథకంక్రింద ప్రస్తుత సంవత్సర బడ్జెటులో రూ. 12.15 లక్షలు కేటాయించబడింది. వివరాలను లభ్యమయినపిమిట ఈ పథకం అమలుపరచబడగలదు